విలేకరులు కావలెను
TELANGANA VANI TELUGU DAILY R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక

తెలంగాణ వాణి TV
THE VOICE OF TELANGANA
ఎడిటర్ జేరిపోతుల సంపత్
9912758107

సంపుటి: 16 | సంచిక : 123 | బుధవారం 02. 9. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00



## కవిత రహస్యంగా కాంగ్రెస్ నాయకులను కలవలేదా?

**హైదరాబాద్:(తెలంగాణ వాణి)**
తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కవిత నిజామాబాద్ సభలో చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి స్పందించారు. భీమ్‌గల్ మండలం లింబాద్రిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "కవిత మధ్యలో వచ్చారు.. మధ్యలోనే వెళ్లారు. కష్టకాలంలో కేసీఆర్‌కు అండగా ఉంది నేనా? పార్టీని వదిలెల్లిన కవితనా? నేను కాంగ్రెస్‌లో చేరడానికి ఎవరితోనూ మంతనాలు జరపలేదని నరసింహస్వామి సాక్షిగా చెబుతున్నా. రహస్యంగా కాంగ్రెస్ నాయకులను కలవలేదని ఆమె చెప్పగలరా? మొదటి నుంచి బీఆర్ఎస్‌లో ఉన్న నాయకులను కవిత టార్గెట్ చేస్తున్నారు. మాపై నిరాధార ఆరోపణలు చేసి మా పార్టీని బలహీనపర్చి, అధికార పార్టీకి లబ్ధి చేకూర్చేలా ఆమె వ్యవహరిస్తున్నారు" అని ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు.

## కాంగ్రెస్ గూండాలు అరాచకాలు

తెలంగాణ రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇటీవల కాంగ్రెస్ శ్రేణుల దాడికి గురైన బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షుడిని పరామర్శించేందుకు వెళు_న్న బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావును పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా అరెస్టయిన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుతో ఫోన్‌లో మాట్లాడి సంఘీభావం తెలిపినట్లు నితిన్ నబీన్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు. కాంగ్రెస్ గూండాలు అరాచకాలకు పాల్పడుతూ భౌతిక దాడులు చేసినప్పుడు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించే ప్రభుత్వ యంత్రాంగం, బాధితులకు అండగా నిలిచేందుకు బీజేపీ నేతలు వెళ్తుంటే మాత్రం అరెస్టులకు పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు. రాజ్యాంగ పరిరక్షణ గురించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పే నీతులన్నీ కేవలం బూటకమని, ప్రజలను మభ్యపెట్టే నాటకాలని దుయ్యబట్టారు. రాష్ట్రంలో సాగుతున్న ఈ నియంతృత్వ పాలనకు తెలంగాణ ప్రజలు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని తన ట్వీట్‌లో నితిన్ నబీన్ హెచ్చరించారు.

# ఢిల్లీలో 'స్టేట్' పొలిటికల్ హీట్



- కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్ కీలక భేటీ
- రాష్ట్రంలో ఇటీవలి రాజకీయ పరిమాణాలపై ఇరువురి మధ్య కీలక చర్చ
- మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ అంశాలపై వీరిద్దరి మధ్య చర్చ
- మంత్రి కొండా సురేఖ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు,
- వారు ఇచ్చిన వివరణ తదితర అంశాలపై కేసీ వేణుగోపాల్‌తో రేవంత్ చర్చ

హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయి 'గ్లోబల్ నాలెడ్జ్ హబ్'గా తీర్చిదిద్దే సంకల్పానికి ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థల నుంచి విశేష మద్దతు లభించిందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అత్యంత సంతోషం వ్యక్తం చేశారు. విద్యా రంగంలో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతూ బ్రిటన్‌కు చెందిన ప్రఖ్యాత 'యూనివర్సిటీ ఆఫ్ లండన్', అమెరికా (బోస్టన్)కు చెందిన 'నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ'లు హైదరాబాద్‌లో తమ ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అంతేకాకుండా ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీతో పాటు దాని అనుబంధ విభాగాలు తెలంగాణలో ప్రత్యేక కోర్సులు, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లను అందించేందుకు అమితమైన ఆసక్తి కనబరిచాయని సీఎం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తెలిపారు.

**ఖహైదరాబాద్ తెలంగాణ వాణి)**
హస్తిన పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తో ఆయన నివాసంలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఢిల్లీలో కొనసాగుతోన్న ఈ సమావేశంలో రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు, కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా మంతనాలు జరుపుతున్నట్లుగా తెలుస్తోంది. తెలంగాణలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు పార్టీ పరంగా చేపడుతున్న కార్యక్రమాలను కేసీ వేణుగోపాల్‌కు సీఎం వివరిస్తున్నట్లుగా సమాచారం. నామినేటెడ్ పదవుల భర్తీ, పార్టీ బలోపేతం, రాబోయే రాజకీయ వ్యూహాలపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించబోతున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి.

**కొండా సురేఖ, చిన్నారెడ్డి ఎపిసోడ్‌లపైనే చర్చ..**

ఇదే సమావేశంలో ఇటీవల రాష్ట్రంలో చోటుచేసుకున్న కొన్ని ముఖ్యమైన పరిణామాలు చర్చకు రాబోతున్నట్లుగా తెలుస్తోంది. మంత్రి కొండా సురేఖ, ఆమె కూతురు సుస్మిత చేసిన వ్యాఖ్యలు, దాని చుట్టూ ముసిరిన వివాదం, తదనంతర పరిణామాలపై అధిష్టానానికి టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా చేసుకుని సీఎం రేవంత్ పూర్తి వివరాలు అందించినట్లుగా సమాచారం. మరోవైపు పార్టీ సీనియర్ నేత, ప్లానింగ్ బోర్డ్ ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి వ్యవహారంపై కూడా ఈ భేటీలో చర్చించి ఓ నిర్ణయానికి రానున్నట్లుగా ప్రచారం జరుగుతోంది.

**రాజగోపాల్ రెడ్డి మంత్రాంగం..**

అయితే, రేపు మరికొందరితో కేసీ వేణుగోపాల్ భేటీ కాబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే మంత్రి కొండా సురేఖకు అపాయింట్‌మెంట్ కూడా వచ్చేసింది. మరోవైపు కేసీని కలిసేందుకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా విశ్వప్రయత్నం చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. మంత్రివర్గ విస్తరణలో ఇచ్చిన మాట మేరకు తనకు అవకాశం కల్పించాలని ఆయన అధిష్టాన పెద్దలను కలిసి అడుగబోతున్నారనే ప్రచారం జోరుగా జరుగుతోంది.



## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

- పథకాల అమలుపై సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను సీజే ధర్మాసనం రద్దు
- పథకాలపై స్టే విధించడాన్ని సవాల్‌చేస్తూ ప్రభుత్వం దాఖలుచేసిన అప్పీలుపై హైకోర్టు మంగళవారం విచారణ
- 2014 నుంచి అమలవుతున్న సంక్షేమ పథకాలపై పిటిషన్ దాఖలైందన్నారు.
- ఈ పథకాల అమలు.. పిటిషనర్‌పై ఎలాంటి ప్రభావం చూపడంలేదు
- అతని హక్కులకూ భంగం వాటిల్లలేదని, అంతేకాకుండా పథకం లబ్ధిదారు కూడా కాదన్నారు.
- ఇది ప్రజాప్రయోజన వ్యాజ్యం కాదని పేర్కొన్నారు.
- షాదీ ముబారక్ లాంటి పథకాన్ని సుప్రీంకోర్టు అనుమతించిందని, అలాంటిదే కల్యాణలక్ష్మి పథకమన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రజలను మోసం చేస్తున్నారు



- బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి
- "ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో 40లక్షల మంది యువత ఇబ్బందులు
- సర్టిఫికెట్లు ఇవ్వకుండా కళాశాలల యాజమాన్యాలు వేధిస్తున్నాయి.
- సమస్యలపై ప్రశ్నిస్తున్న పాలిటెక్నిక్ విద్యార్థుల గొంతు నొక్కుతున్నారు.
- రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేస్తున్నారు.
- రాష్ట్రంలో 22లక్షల మంది రైతులు మోసపోయారు.
- వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12వేలు ఇస్తామన్నారు..
- కానీ, ఇప్పటి వరకు ఇవ్వలేదు"

## ఉగ్రవాదం వ్యూహాత్మక సంపద కారాదు

- ఉగ్రవాదాన్ని ఎగదోసే దాయాది పాకిస్థాన్‌కు భారత్ ఎప్పటికప్పుడు గట్టి హెచ్చరిక
- కిర్గిస్థాన్‌లో షాంఘై సహకార సంస్థ సదస్సు వేదికగా ప్రధాని మోదీ గట్టి సందేశం
- ఉగ్రవ్యవస్థను సమూలంగా నిర్మూలించాలి
- ద్వంద్వ ప్రమాణాలకు తావుండకూడదు
- "తీవ్రమైన అంశాలపై అందరిదీ ఒకే మాట ఉండాలి.
- ఉగ్రవాదాన్ని ఒక విధానంగా ఉపయోగిస్తూ, ఉగ్రమూకలకు ఆశ్రయం కల్పించే దేశాలకు గట్టి సందేశం ఇవ్వాలి.



## చర్యకు మించి ప్రతి చర్యలు

### యూత్ కాంగ్రెస్ నేతల దాడి హేయం

### బిజెపి కార్యాలయ రక్షణపై పోలీసుల నిర్లక్ష్యం

### బండి సంజయ్



**హైదరాబాద్ తెలంగాణ వాణి)** హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కార్యాలయం వద్ద ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి, ఆ పార్టీ కార్యాలయ గేటుకు నల్ల రంగు పూస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో మిగతా 2లో..

## జిల్లాల్లోనూ ఐవీఎఫ్ సేవలు

### ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఫెర్టిలిటీ, ఐవీఎఫ్ సేవలు

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్ తెలంగాణ వాణి)**
ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఫెర్టిలిటీ, ఐవీఎఫ్ సేవల విస్తరణకు చర్యలు చేపడుతున్నట్లు తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆయా జిల్లాలకూ దశలవారీగా ఐవీఎఫ్ సేవలు విస్తరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో వైద్యశాఖ అధికారులతో మంత్రి దామోదర రాజనర్సింహ సక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకు పలు కీలక మిగతా 2లో..



## భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు హౌస్ అరెస్టు

**హైదరాబాద్ తెలంగాణ వాణి)**
భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తార్నాకలోని ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. భాజపా నల్గొండ జిల్లా అధ్యక్షుడి నివాసానికి వెళ్లనున్నట్టు ప్రకటించడంతో ఆయన్ను గృహనిర్బంధం చేసినట్టు పోలీసులు తెలిపారు. నల్గొండ జిల్లాలో నిన్న భాజపా, కాంగ్రెస్ శ్రేణుల మధ్య పరస్పరం దాడులు జరిగాయి. నల్గొండలో మంత్రి కోమటి రెడ్డి కార్యాలయంపై భాజపా కార్యకర్తలు కోడిగుడ్ల దాడి చేయగా.. భాజపా నల్గొండ జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి నివాసంపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేశారు.

## తెలంగాణ భవితకు కొత్త బాట

### గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా హైదరాబాద్

### ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థలతో తెలంగాణ కీలక ఒప్పందాలు

### 'తెలంగాణ రైజింగ్'కు మరో ముందడుగు



**హైదరాబాద్ తెలంగాణ వాణి)** హైదరాబాద్‌ను దేశంలోనే అతి పెద్ద గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేసింది. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యాసంస్థలను హైదరాబాద్‌కు తీసుకురావాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ బృందం బ్రిటన్, అమెరికాలో పర్యటించింది. ఆగస్టు 19 నుంచి 29 వరకు జరిగిన ఈ పర్యటనలో మిగతా 2లో..

## 'హైడ్రా' కమిషనర్ రంగనాథ్‌కు బిగ్ రిలీఫ్.. సింగిల్ బెంచ్ ఆర్డర్‌పై డివిజన్ బెంచ్ స్టే!

**హైదరాబాద్:(తెలంగాణ వాణి)**
హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయనను కమిషనర్ బాధ్యతల నుంచి వెంటనే తప్పించాలంటూ గతంలో సింగిల్ బెంచ్ జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు డివిజన్ బెంచ్ తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. గతంలో విచారణ చేపట్టిన సింగిల్ బెంచ్, 'హైడ్రా' ప్రాధాన్యతను పరిగణనలోకి తీసుకుంటూ ఆ స్థానంలో డీజీ హోదా కలిగిన ఉన్నతాధికారిని నియమించాలని భావించింది. అందులో భాగంగానే రంగనాథ్‌ను వెంటనే ఆ పదవి నుంచి తప్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ కీలక ఉత్తర్వులు ఇచ్చింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఈ తీర్పును తీవ్రంగా పరిగణించిన కమిషనర్ ఏవీ రంగనాథ్, ఆ ఉత్తర్వులను సవాలు చేస్తూ వెంటనే హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. తన నియామకం, సింగిల్ బెంచ్ ఆదేశాల్లోని అంశాలపై పిటిషన్ దాఖలు చేశారు.

## వెయ్యి రోజుల పాలనలో ఆర్టీసీలో విప్లవాత్మక మార్పులు



- బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- టీజీ ఆర్టీసీ కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తోంది
- ఆర్టీసీ ఉద్యోగులు, ప్రయాణికులకు సమ ప్రాధాన్యం ఇస్తున్నాం
- ప్రయాణికులకు వసతులు, ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు
- త్వరలోనే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహిస్తాం
- రోజుకు 65 లక్షల మంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుస్తున్నారు
- ఎంత ఒత్తిడి పడినా రాజీపడకుండా సేవలు అందిస్తున్నాం
- పీఎం ఈ డ్రైవ్ కింద మరో 2200 ఎలక్ట్రిక్ బస్సులు చేస్తున్నాం
- మేము వచ్చాక పారదర్శకత కోసం రాష్ట్రంలో చెక్ పోస్టులను ఎత్తివేశాం
- ప్రతి జిల్లాకు ఎన్ ఫోర్స్ మెంట్ టీమ్ ను ఏర్పాటు చేశాం
- ప్రజల ఆత్మగౌరవానికి అనుగుణంగా టీఎస్ స్థానంలో టీజీ పేరును తీసుకువచ్చాం

## తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి



- బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు
- దీనికి విద్యార్థుల భవిష్యత్తే ప్రత్యక్ష సాక్ష్యం
- "ప్రతిపక్షాలపై అసత్యాలు ప్రచారం చేయడంపై ఉన్న శ్రద్ధ
- క్షేత్రస్థాయిలో పిల్లలు పడుతున్న గోస మీద ఎందుకు లేదు?
- కష్టపడి చదువుకున్నా సర్టిఫికెట్లు చేతికి రాక..
- అటు ఉద్యోగాలకు, ఇటు పైచదువులకు వెళ్లలేక వారు దిక్కుతోచని స్థితి
- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.
- తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**నకిరేకల్ : సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి)**
నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన పూల సతీష్ కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ వేముల వీరేశం హాజరై చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది.

## కాంగ్రెస్ టౌన్ యువజన అధ్యక్షుడిగా అఖిల్ మాల

### యువతను సమీకరించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

**జనగామ/బచ్చన్నపేట, సెప్టెంబరు 1 (తెలంగాణ వాణి):**



బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ టౌన్ యువజన అధ్యక్షుడిగా అఖిల్ మాల నియమితులయ్యారు. పార్టీ అధిష్ఠానం తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అఖిల్ మాల తెలిపారు. పట్టణంలోని యువతను కాంగ్రెస్ పార్టీతో అనుసంధానం చేసి, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తానన్నారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి అవగాహన కల్పిస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులకు అఖిల్ మాల కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నియామకంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## శిరీష హంతకులను కఠినంగా శిక్షించాలి

### బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన



**కొత్తగూడెం, సెప్టెంబరు 1 (తెలంగాణ వాణి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన గిరిజన యువతి శిరీషపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని బంజారా సంఘాల జేఏసీ చైర్మన్ బానోత్ వీరు నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం రాత్రి కొత్తగూడెం పట్టణంలో జేఏసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు నాయక్ మాట్లాడుతూ నర్సింగ్ విద్య పూర్తి చేసి హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తున్న శిరీష హత్యకు గురికావడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. గిరిజన యువతుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా త్వరితగతిన విచారించి నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎస్‌టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు భూక్య మోహన్, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రాజా, జేఏసీ నాయకులు బానోత్ రమేష్, లావుడియా సత్యనారాయణ, సేవాలాల్ సేన రాష్ట్ర మీడియా ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్, మహిళా జేఏసీ నాయకులు భట్టు మంజుల, మాలోత్ గంసీ, బుక్య హిరణ్యతో పాటు బంజారా జర్నలిస్టులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలపై బీఆర్ఎస్ సమరభేరి

### వారం రోజుల పాటు నిరసన కార్యక్రమాలు: బండి రజినికుమార్



**హసన్‌పర్తి, సెప్టెంబరు 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తయినా ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని హసన్‌పర్తి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బండి రజినికుమార్ విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా సమస్యలపై నియోజకవర్గవ్యాప్తంగా వారం రోజుల పాటు నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మంగళవారం ఎర్రగట్టుగుట్టలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో కార్యాచరణను వెల్లడించారు. సెప్టెంబరు 2న ప్రభుత్వ వైఫల్యాలపై చార్జ్‌షీట్ విడుదల చేసి ధర్నాలు, 3న రైతు సదస్సులు, 5న నిరుద్యోగులు, యువత సమస్యలపై ర్యాలీలు, 6న కార్మికుల సమస్యలపై నిరసనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్నికల హామీలను గుర్తుచేస్తూ 'కాంగ్రెస్ బాకీ కార్డులు' ప్రతి ఇంటికీ పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజాపోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. సమావేశంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.3.75 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి

### 20 ఏళ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హసన్‌పర్తి, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
వర్ధన్నపేట నియోజకవర్గంలోని గ్రేటర్ వరంగల్ 1, 65, 66వ డివిజన్లలో రూ.3.75 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మంగళవారం శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 20 ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే పనులు చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. ప్రజలు సమస్యల పరిష్కారం కోసం 'డయల్ యువర్ ఎమ్మెల్యే'ను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చిర్ర రాము, సునీల్, గొర్రె కిరణ్, ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ రైతు రాజు, ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి, హసన్‌పర్తి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాకేష్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పింగిలి వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, మాజీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, కనపర్తి కిరణ్, వీసం సురేందర్‌రెడ్డి, స్వాతి, దేవరకొండ అనిల్, చంటి రెడ్డి, వెంకటస్వామి, ఆనంద్, నరసింహరాములు తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: దాస్యం వినయ్ భాస్కర్

**తెలంగాణ వాణి,ఉమ్మడి వరంగల్ బ్యూరో,(ఆగష్టు 01 )**
: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులు గడిచినా ఒక్క హామీని పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆరోపించారు. హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, నన్నపనేని నరేందర్, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డితో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి 6 వరకు హామీల అమలుపై నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలతో పాటు అనేక అదనపు సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో విసుగు వచ్చిందని,హామీలు అమలు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. జీవో నంబర్ 97ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై నిరసనలు చేపడతామని అన్నారు. రైతులు యూరియా కోసం




ఇబ్బందులు పడుతున్నారని, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అక్రమ వసూళ్ల ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మాట్లాడుతూ, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రతిపక్ష నేత కేసీఆర్‌ను రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం సరికాదన్నారు. దమ్ముంటే అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు రావాలని సవాల్ చేశారు. ఢిల్లీ పర్యటనలతో తెలంగాణకు ఏం తీసుకొచ్చారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ దాడికి నిరసనగా బీజేపీ ఆందోళన

**వనపర్తి, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేశారని ఆరోపిస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం నిరసన చేపట్టారు. కాంగ్రెస్ దాడి రాజకీయాలను నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్ మాట్లాడుతూ.. శాంతియుతంగా నిరసన చేస్తున్న తమ పార్టీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారని ఆరోపించారు. బీజేపీ కార్యాలయాలపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పార్టీ నాయకులకు



భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.



## ఎస్ఐఆర్ పై గ్రామసభ నిర్వహణ

### సర్పంచ్ అంగోత్ లలిత కిషన్ నాయక్

**వనపర్తి : సెప్టెంబర్ 1, (తెలంగాణ వాణి ప్రతినిధి**
) పెద్దమందడి మండలంలోని చికారు చెట్టు తండా గ్రామపంచాయతీలో ఎస్ఐఆర్ పై హేరింగ్ గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభకు గ్రామ సర్పంచ్ గౌరవ అంగోత్ లలిత కిషన్ నాయక్ సభాధ్యక్షత వహించారు. ఈ గ్రామసభలో జిపిఓ నాగరాజు, సూపర్వైజర్ రాజు, బీఎల్ఓ చిట్టెమ్మ, గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రీతి సుధన్, ఉప సర్పంచ్ గుజ్జమ్మతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామసభలో ఎస్ఐఆర్ కు సంబంధించిన అంశాలు, ఓటర్ల జాబితా పరిశీలన, అర్హులైన ఓటర్ల వివరాలు, ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలు, సూచనలుపై చర్చించడం జరిగింది. గ్రామస్తులకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అధికారులు అవగాహన కల్పించారు. ప్రజలు తమ వివరాలను పరిశీలించుకుని, అవసరమైన సవరణలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఈ గ్రామసభలో పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులకు సర్పంచ్ అంగోత్ లలిత కిషన్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## నర్సాపూర్‌లో అనుమతుల్లేని ప్రైవేట్ ఆసుపత్రి సీజ్

**నర్సాపూర్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నర్సాపూర్‌లోని మెదక్ రోడ్డులో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న 'న్యూ అమ్మ చిన్నపిల్లల జనరల్ హాస్పిటల్'ను వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సీజ్ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డీఎంహెచ్‌వో డాక్టర్ గణేశ్వర్ ఆధ్వర్యంలో అధికారులు ఆసుపత్రిని తనిఖీ చేశారు. అవసరమైన రిజిస్ట్రేషన్లు, అనుమతులు లేకుండా ఆసుపత్రి నిర్వహిస్తున్నట్లు గుర్తించి రికార్డులను పరిశీలించారు. నిర్వాహకుడు డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్‌కు నోటీసు జారీ చేసి ఆసుపత్రిని మూసివేయించారు. అనుమతులు లేకుండా ఆసుపత్రులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య.



**పెద్దపల్లి, సెప్టెంబర్ 1(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ఎంఈఓ ఇల్లందుల విజయ్‌కుమార్, ఏపీఎం పద్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు యూనిఫాంలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీక్ సోహెల్, వార్డు సభ్యుడు పచ్చునూరి రాజ్‌కుమార్, సిసి బిక్షపతి, ఆదివరాహ టైలరింగ్ సెంటర్ మహిళలు, నాయకులు మల్లారపు అరుణ్‌కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ చెరువు అభివృద్ధికి అదనంగా మరో 3 కోట్ల నిధులు మంజూరు.

### మున్సిపల్ పాలకవర్గం హర్షం వ్యక్తం.



**హుస్నాబాద్, సెప్టెంబర్ 01 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎల్లమ్మ చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.3 కోట్ల నిధులు మంజూరు చేయడంపై పట్టణ కాంగ్రెస్, మున్సిపల్ పాలకవర్గం హర్షం వ్యక్తం చేసారు. హుస్నాబాద్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి. వెంకట రమణ, మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ ఇప్పటికే రూ.18.50 కోట్లతో ఎల్లమ్మ చెరువు సుందరీకరణ, గ్లాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టగా అవి తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. తాజాగా మంజూరైన రూ.3 కోట్లతో పార్కు అభివృద్ధి, లైటింగ్, వాకింగ్ ట్రాక్ తదితర సుందరీకరణ పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. త్వరలోనే గ్లాస్ బ్రిడ్జి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. ఎల్లమ్మ చెరువు పనులు తుది దశకు చేరుకోవడం తో అదనపు నిధులు మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారని తెలిపారు. దీనిపై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వంటీయూఎఫ్ఐడీసీ ద్వారా రూ.3 కోట్లు మంజూరు చేసిందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు. ఎల్లమ్మ చెరువుతోపాటు కొత్తచెరువు,పల్లెచెరువులను అభివృద్ధి చేస్తూ పట్టణాన్ని పర్యాటక కేంద్రంగాతీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పట్టణ కాంగ్రెస్, మున్సిపల్ పాలకవర్గం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశం లో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు పూదరి వరప్రసాద్, వైద్యం కిరణ్ ప్రసాద్, బూరుగు లత, సావుల మంజుల, భూక్య సంపత్ నాయక్, కేశవేణి రమేష్, బొలిశెట్టి రాజు, పిల్లి తిరుపతి, కో ఆప్షన్ సభ్యులు ఎండి. హసన్, భూక్య సరోజన, మాజీ కౌన్సిలర్ వల్లపు రాజు,నాయకులు మైదం శెట్టి వీరన్న, సిహెచ్ .విద్యాసాగర్, గట్టు రాములు,డి.కొమురయ్య , తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలపై సమీక్ష



**నర్సాపూర్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిని డీసీహెచ్ శివదయాల్ మంగళవారం సందర్శించి వైద్య సేవలు, సౌకర్యాలు, ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. మాతృ, శిశు వైద్యం, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, మధుమేహం, రక్తపోటు వంటి అంటువ్యాధులు కాని వ్యాధుల సేవలను పరిశీలించారు. రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్యం అందేలా వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని శివదయాల్ సూచించారు. ఆసుపత్రిలో ఆహారం నాణ్యత, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విధుల్లో ఉన్న సిబ్బంది తప్పనిసరిగా ఐడీ కార్డులు ధరించాలని ఆదేశించారు. ప్రతి విభాగంలో బాధ్యతలను స్పష్టంగా కేటాయించి నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతి నీటి బొట్టు ను ఒడిసిపట్టాలి,

### భూగర్భ జలాలు పెంచాలి, సర్పంచ్ కొల్లు పుల్లమ్మ

**చిలుకూరు సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి )**
చిలుకూరు గ్రామంలోని రైతులతో, గ్రామ ప్రజలతో భారీ ర్యాలీ నిర్వహించి నీటి యొక్క ఆవశ్యకతను ఎల్నినో ప్రభావంతో ఏర్పడేటువంటి నీటి కొరత గురించి, అలాగే నీటిని ఎలా పొదుపు చేయాలి? ఎలా ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచాలనే ఉద్దేశంతో ప్రతి ఇంటికి ఇంకుడు గుంటలు, వ్యవసాయ భూముల్లో నీటి కుంటలు, వాటర్ రీఛార్జ్ పై అవగాహన కల్పించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ, నాగయ్య ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా పరిషత్ సీఈవో శిరీష , ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు , ఏ పీ ఓ నిర్మల , పంచాయతీ కార్యదర్శి షరీపుద్దీన్ , పలు వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, రైతులు, మహిళా సోదరీమణులు,అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొనడం జరిగినది.

## అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించిన నాగుర్ల



**వరంగల్, ఆగస్టు 1 (తెలంగాణ వాణి ఉమ్మడి వరంగల్ బ్యూరో):**
అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుల కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు. గీసుగొండ మండలం అనంతరం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు గుర్రం రఘు బావ కృష్ణను హంటర్ రోడ్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని, అందుతున్న వైద్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే మొగిలిచర్లకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు గజ్జి రాజు సతీమణిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా నాగుర్ల మాట్లాడుతూ అనారోగ్యంతో ఉన్నవారిని పరామర్శించి మనోధైర్యం కల్పించడం సామాజిక బాధ్యత అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యమకారులు సందెల సునీల్‌కుమార్, జూపాక భాస్కర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన సభ ఏర్పాట్ల పరిశీలన

### సెప్టెంబర్ 5న నకిరేకల్‌లో సీఎం పర్యటన



**నకిరేకల్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సెప్టెంబర్ 5న నకిరేకల్ మినీ స్టేడియంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం మంగళవారం కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌తో కలిసి పరిశీలించారు. సీఎం పర్యటనలో భాగంగా 100 పడకల ఆసుపత్రి ప్రారంభంతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ఉంటాయని వీరేశం తెలిపారు. సభా వేదిక, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్, తాగునీరు తదితర ఏర్పాట్లను పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ 1000 రోజుల పాలన : పర్స శ్యామ్‌రావు

**తెల్లాపూర్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజుల పాలన పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సంగారెడ్డి డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్‌రావు ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధిపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రూపొందించిన '1,000 డేస్ ఆఫ్ పీపుల్ ఫస్ట్ గవర్నన్స్' పోస్టర్‌ను ఆవిష్కరించారు. విద్య, వైద్యం, సామాజిక న్యాయం, అభివృద్ధి, మెరుగైన పాలనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని శ్యామ్‌రావు తెలిపారు. 'సంకల్పం కాదు.. సాధించిన సత్యం' నినాదంతో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు.

## ఎస్‌జీఎఫ్ క్రీడా ఎంపిక పోటీలు ప్రారంభం



**ధర్మారం, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా ఎంపిక పోటీలు మంగళవారం నంది మేడారం టీజీ ఆర్ఎస్ బాలుర పాఠశాలలో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. మండల విద్యాధికారి పి. ప్రభాకర్, ఉపసర్పంచ్ అరిగె రవి ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఎస్‌జీఎఫ్ పోటీలు దోహదపడతాయని తెలిపారు. అండర్-17, అండర్-14 బాలుర విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ తదితర క్రీడల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జోనల్ స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని నిర్వాహకులు సూచించారు. కార్యక్రమంలో టీజీ ఆర్ఎస్ ప్రిన్సిపాల్ విద్యాసాగర్, కార్యదర్శి మోనిక, వార్డు సభ్యులు శ్రీనివాస్, లచ్చయ్య, ఎస్‌జీఎఫ్ మండల కన్వీనర్ సౌజన్యతో పాటు మండల పీడీలు శ్రీనివాస్, గౌతమ్, కొమురయ్య, కుమార్, రాజశేఖర్, పుష్పలత, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ నోటీసుల జారీపై సమీక్ష



**హైదరాబాద్/శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 1 (తెలంగాణవాణి)**
: శేరిలింగంపల్లి జోనల్ మున్సిపల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ నోటీసుల జారీపై సమీక్షా సమావేశం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్లు సేవా ఇస్లావత్, బాలకృష్ణ, చాముండేశ్వరి పాల్గొన్నారు. కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఓటర్లు, ప్రజలు సమావేశంలో పాల్గొని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇంట్లో లేని ఓటర్లకు నోటీసులు అందజేయడం, చిరునామా మారినవారు, వృద్ధులు, వలస వెళ్లినవారు, మరణించిన వారి పేర్లు జాబితాలో కొనసాగడం, పేరు, వయస్సు, చిరునామా తదితర వివరాల్లో తప్పులు వంటి అంశాలపై చర్చించారు. ఎస్ఐఆర్ నోటీసుల జారీపై బీఎల్‌ఓలకు సరైన శిక్షణ, అవగాహన కల్పించాలని పలువురు కోరారు. ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలు, సమస్యలను జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్ నమోదు చేసుకున్నారు.

## మన గ్రోమోర్ సెంటర్‌లో పురుగుమందుల దుకాణం తనిఖీ

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని మన గ్రోమోర్ సెంటర్ పురుగుమందుల దుకాణాన్ని మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ తనిఖీ చేశారు. స్టాక్, విక్రయ రికార్డులు, బిల్లులు, లైసెన్స్ తదితరాలను పరిశీలించి మూడు పురుగుమందుల నమూనాలను సేకరించి ప్రయోగశాల పరీక్షలకు పంపించారు. రైతులకు నాణ్యమైన పురుగుమందులనే విక్రయించాలని, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని దుకాణ నిర్వాహకులకు సూచించారు. రైతులు మందులు కొనుగోలు సమయంలో బిల్లు తీసుకోవడంతో పాటు లేబుల్‌పై సూచించిన విధంగానే వినియోగించాలని రాజ్‌కుమార్ సూచించారు.

## కొత్తపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో నాణ్యత పరిశీలన



**జమ్మికుంట, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరానికి జాతీయస్థాయి గుర్తింపు సర్టిఫికెట్ కోసం నేషనల్ క్వాలిటీ సర్వీసెస్ అసెస్‌మెంట్ బృందం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నాణ్యత ప్రమాణాలను పరిశీలించింది. వైద్య సేవలు, మందుల పంపిణీ, రికార్డుల నిర్వహణ, అందుబాటులో ఉన్న సదుపాయాలను బృందం పరిశీలించింది. నాణ్యత ప్రమాణాలు సంతృప్తికరంగా ఉంటే జాతీయస్థాయి గుర్తింపు లభించే అవకాశం ఉందని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రభుదాస్ తెలిపారు. డివిజన్‌లోని అన్ని ఆరోగ్య ఉపకేంద్రాలకు జాతీయస్థాయి గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జాతీయస్థాయి అసెసర్లు డాక్టర్ దినేష్ కుమార్, డాక్టర్ జార్జ్ ఇమ్మానియేల్, కౌన్సిలర్ పోల్నేని అజయ్ రావు, వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ నోటీసులకు స్పందన

**కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితాలో ఆధారాలు సక్రమంగా లేని వారికి జారీ చేసిన నోటీసులపై ధ్రువపత్రాల స్వీకరణ చేపట్టారు. గ్రామంలో 273 నోటీసులు జారీ చేయగా, 262 మంది ధ్రువపత్రాలను అధికారులకు అందజేశారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా నోటీసులు అందించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ ద్యాగ గంగాధర్, కార్యదర్శి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# దేవరకొండలో మరింత మెరుగైన వైద్య, ప్రభుత్వ సేవలు

- డయాలసిస్ కేంద్రం 5 నుంచి 10 పడకలకు విస్తరణ..
- సదరం క్యాంపు, అంబులెన్స్ ప్రారంభం
- త్వరలో దేవరకొండలోనే వాహన రిజిస్ట్రేషన్ సేవలు
- కొత్త మండలాల్లో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు
- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
కాంగ్రెస్ ప్రజా పాలనలో భాగంగా దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య, ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నామని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు. దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో 5 పడకల డయాలసిస్ కేంద్రాన్ని 10 పడకలకు విస్తరించి, అదనపు పరికరాలు, మౌలిక వసతులతో అందుబాటులోకి తీసుకువచ్చారు. అలాగే దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ల కోసం వారానికి రెండు రోజులపాటు స్థానికంగానే క్యాంపులు నిర్వహించేలా ప్రత్యేక కేంద్రాన్ని ప్రారంభించారు. అత్యవసర వైద్య సేవల కోసం ఆసుపత్రికి అంబులెన్స్‌ను కూడా





అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డయాలసిస్ కోసం పేదలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా దేవరకొండలోనే మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమన్నారు. దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ కోసం నల్లగొండకు వెళ్లాల్సిన ఇబ్బందులు తొలగించామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేసేందుకు దేవరకొండలోనే త్వరలో వాహన రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభించనున్నట్లు చెప్పారు. కొత్తగా ఏర్పడిన మండలాల్లో అన్ని ప్రభుత్వ శాఖల సేవలు ఒకే చోట అందేలా ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయాల సముదాయాలను ఏర్పాటు చేయడానికి చర్యలు కొనసాగుతున్నాయన్నారు. దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి గతంలోనూ కృషి చేశానని, ప్రస్తుతం ప్రజల ఆశీర్వాదంతో మరింత బలోపేతం చేస్తున్నామని బాలు నాయక్ తెలిపారు. నియోజకవర్గంలో వైద్యం, విద్య, సాగునీరు, రహదారులు, తాగునీరు, సంక్షేమంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆలంపల్లి నర్సింహా, వడ్త్య దేవేందర్, హన్మంత్ వెంకటేష్ గౌడ్, దేవరకొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మరుపాకుల సురేష్ గౌడ్, కౌన్సిలర్లు, వివిధ మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆర్టీఏ అధికారులు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతిగా వెయ్యి రోజుల ప్రజాపాలన

**జగిత్యాల కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా సంబరాలు**

**జగిత్యాల, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గజంగి నందయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, విద్యా, వైద్య రంగాల అభివృద్ధి వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి బండ శంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్, అడు



వాల జ్యోతి లక్ష్మణ్, ఎన్ఆర్ఐ సెల్ చాంద్‌పాషా, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మన్సూర్, జిల్లా యూత్ అధ్యక్షుడు బీరం రాజేశ్, ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్‌కుమార్, సురేందర్‌నాయక్, మాజీ ఏఎంసీ చైర్మన్లు దామోదర్‌రావు, నక్కల రవీందర్‌రెడ్డి, పట్టణ, మండల పార్టీ అధ్యక్షుడు కొత్త మోహన్,బాలముకుందం, సీనియర్ నాయకులు గట్టు సతీష్, తాటిపర్తి శరత్‌రెడ్డి, డీలర్ రవి తదితరులు పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల కార్యవర్గ సభ్యులు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# సేవా కార్యక్రమాలతో శ్రావ్య పటేల్ జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాల్ల హరీష్‌రెడ్డి సతీమణి వ్యాల్ల శ్రావ్య పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని రామగుండం నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు మేకల రామస్వామి, కొండ సురేష్ ఆధ్వర్యంలో తబిత ఆశ్రమంలో అన్నదానం చేసి కేక్ కట్ చేశారు. రౌతు గణేష్, ఎండీ తమీమ్, ఎండీ వాషిమ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం చేయడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలు నిర్వహించడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తూ శ్రావ్య పటేల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అల్లి గణేష్, నిమ్మ రాజుల సాగర్, యువరాజ్



నేత,మేడం సతీష్, నిజాముద్దీన్, శివమిన్ను, మల్లేష్, అశ్రఫ్, రవితేజ, వషిమ్, ప్రణీత్, శ్రీనివాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా నేత మానాల కిషన్**

**బుగ్గారం, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సుమారు 30 లక్షల మంది విద్యార్థుల రూ.14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా నాయకుడు మానాల కిషన్ డిమాండ్ చేశారు.ఈ మేరకు బుగ్గారం నాయబ్ తహసీల్దార్ రాకేష్‌కు జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. నిధులు విడుదల కాకపోవడంతో పేద బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఫీజులు చెల్లించలేక చదువులు కొనసాగించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల జేఏసీ నాయకులు పోషరాజు,



రాజు, విష్ణు, వెంకటేష్, చరణ్, శివ, దివాకర్, ఆర్యన్, ఉపేందర్, రాజేందర్, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలతో మమేకమైతేనే పోలీసులపై నమ్మకం

**పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**

**తిమ్మాపూర్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మంగళవారం వార్షిక తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసుల ఫైళ్లు, లాకప్, ఆయుధాగారం, రిసెప్షన్ నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం ద్వారా పోలీసులపై ప్రజల్లో నమ్మకం పెంచాలని సూచించారు. రాత్రి గస్తీ, బ్లూకోల్ట్స్, పెట్రోకార్లను ముమ్మరం చేసి నేర నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు.పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి సాంకేతిక ఆధారాలతో పకడ్బందీగా చార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా, సైబర్ నేరాలపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. 'నేను సైతం' కార్యక్రమంలో భాగంగా ప్రధాన కూడళ్లు, గ్రామాలు, కాలనీల్లో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, తిమ్మాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) బొల్లం రమేష్, ఎల్.ఎండి సబ్-ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## ఆయిల్‌పామ్‌తో దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం



**పెద్దపల్లి, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
ఈసాల తక్కళ్లపల్లి గ్రామంలో రైతు కడారి విజయ్ సాగు చేసిన 2022--23 నాటి ఆయిల్‌పామ్ తోటలో నాలుగో ఏడాది పంట కోత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం ఉద్యానవన అధికారి ఏ. జ్యోతి మాట్లాడుతూ ఆయిల్‌పామ్ దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం అందించే పంటగా పేర్కొన్నారు. వ్యవసాయ అధికారి బండి ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ ఒక ఎకరం వరికి అవసరమయ్యే నీటితో 3--4 ఎకరాల ఆయిల్‌పామ్ సాగు చేయవచ్చని, ప్రభుత్వం రాయితీలు అందిస్తోందని తెలిపారు. వరితో పోలిస్తే ఆయిల్‌పామ్ అధిక లాభదాయకమని, రైతులు ప్రత్యామ్నాయ పంటగా సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి ఏ. జ్యోతి, ఏవో బండి ప్రమోద్ కుమార్, తిరుమల ఆయిల్‌పామ్ ఫీల్డ్ అసిస్టెంట్ టీ. ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.



## పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

**టీజీఈజేఏసీ జిల్లా కన్వీనర్ తూము రవీందర్ పటేల్**

**పెద్దపల్లి, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీజీఈజేఏసీ జిల్లా కన్వీనర్ తూము రవీందర్ పటేల్ డిమాండ్ చేశారు. పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ కార్యాలయ ఆవరణలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు, నల్లచొక్కాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ పటేల్ మాట్లాడుతూ.. పదవీ విరమణ అనంతరం ఉద్యోగులకు ఆర్థిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. సీపీఎస్ విధానం ఉద్యోగుల ప్రయోజనాలకు విరుద్ధమని పేర్కొంటూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. పాత పెన్షన్ సాధించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తహసీల్దార్ స్వర్ణ, డిప్యూటీ సర్వేయర్ అధికారి లింగారెడ్డి మారం, నాయబ్ తహసీల్దార్లు రాకేష్, లక్ష్మి, సీనియర్ సహాయకులు అంజన్న, స్వర్ణలత, సంపత్, ఉదయశ్రీ, వరలక్ష్మి తదితరులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాంసాగర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా గంగుల ఐలయ్య



**కొమురవెల్లి:సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం రాంసాగర్ గ్రామంలో కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడిగా గంగుల ఐలయ్య, ఉపాధ్యక్షుడిగా తాడూరి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.పార్టీ బలోపేతానికి ఐలయ్య చేసిన సేవలను గుర్తించి అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం పట్ల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో పార్టీని బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల నాయకులు మరియు రాంసాగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని నూతనంగా ఎన్నుకోబడిన రాంసాగర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## 22ఏ భూముల ఖచ్చితమైన డేటా సిద్ధం చేయాలి

**కలెక్టర్ ప్రతిమాసింగ్**



**టేక్మాల్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
సెక్షన్ 22ఏ పరిధిలోని భూముల వివరాలను మండల, గ్రామాల వారీగా సమగ్రంగా పరిశీలించి ఖచ్చితమైన డేటా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులను ఆదేశించారు. టేక్మాల్ మండలం సాలోజిపల్లిలో భూముల రీ-సర్వే పనులను పరిశీలించిన కలెక్టర్.. భూ భారతి, సాదా బైనామా, రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. 22ఏ భూముల ప్రస్తుత వివరాలను గతంలో సిద్ధం చేసిన డేటాతో పోల్చి, విస్తీర్ణంలో వ్యత్యాసాలుంటే కారణాలను గుర్తించి సవరణలు చేపట్టాలని సూచించారు. ఫారెస్ట్, ప్రభుత్వ, అసైన్డ్, వక్ఫ్, దేవాదాయ, సీలింగ్ తదితర భూముల వాస్తవ స్వభావాన్ని నిబంధనల ప్రకారం నిర్ధారించాలని ఆదేశించారు. రీ-సర్వే పనులను వేగవంతం చేసి, ప్రతి వారం పురోగతిని సమీక్షించాలని సూచించారు. నవంబర్ 30లోగా మండలాల వారీగా యాక్షన్ ప్లాన్, నివేదికలు సమర్పించాలని తహసీల్దార్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహశిల్దార్ తులసిరామ్,రెవెన్యూ అధికారులు సిబ్బంది వాలంటీర్ యుసూఫ్. మండల వ్యవసాయధికారి రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం.



**హుస్నాబాద్ సెప్టెంబర్ 01 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ,వార్డులో మురుగు కాలువ, మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను మున్సిపల్ కమిషనర్ గాదెపాక రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు ప్రజల సౌకర్యార్థం అవసరమైన అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## దీకొండ సారంగపాణి జానపద సంగీతాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలి

### టీవీ, రేడియో జానపద గాయకుడు గడిపె మల్లేశ్



**హుస్నాబాద్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి ఆర్.సి)**
అమర జానపద గాయకుడు దీకొండ సారంగపాణి అందించిన జానపద సంగీతం, సాహిత్యం, కళా సంపదను పాఠ్యాంశాల్లో చేర్చి భవిష్యత్ తరాలకు అందించాలని టీవీ, రేడియో జానపద గాయకుడు గడిపె మల్లేశ్ కోరారు.ారంగపాణి 24వ వర్ధంతి సందర్భంగా హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో గాయకులు, కళాకారులతో కలిసి రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సినీ గేయ రచయిత, సీనియర్ గాయకుడు తెల్లం మురళీమధు మాట్లాడుతూ తెలంగాణ జానపద కళకు దీకొండ సారంగపాణి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయనతో పాటు తెలంగాణ జానపద కళకు సేవలందించిన ప్రముఖుల కళా సంపదను పాఠ్యాంశాల్లో చేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. మరుగున పడుతున్న జానపద కళారూపాలను కాపాడటంతో పాటు యువ కళాకారులను ప్రభుత్వాలు ప్రోత్సహించాలని గడిపె మల్లేశ్ కోరారు. కార్యక్రమంలో డాక్టర్ కొండి సప్తరుషి, కళాకారులు ఎర్రమరాజు దేవరాజు, బస్వపత్రి లక్ష్మయ్య, గొల్లపల్లి వినోద్, గద్ద సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మురుమూరులో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలు

### మాదిగల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం



**పెద్దపల్లి, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
అంతర్గాం మండలం మురుమూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్‌తో పాటు అనుబంధ సంఘాలైన ఎంఎస్పీ, ఎంఎస్ఎఫ్, ఎంఎంఎస్ నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. గుడిసెల దుర్గయ్య మాదిగ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి చెన్నూరి శ్రీనివాస్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల హక్కులు, సామాజిక న్యాయం కోసం ఐక్యంగా ఉద్యమించాలని, గ్రామస్థాయి నుంచి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. యువతను ఉద్యమంలో భాగస్వాములను చేయాలని సూచించారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా ముల్కల నాగరాజు, అధికార ప్రతినిధిగా పుల్లూరు సంతోష్‌కుమార్, ఎంఎస్పీ అధ్యక్షుడిగా గుడిసెల దుర్గయ్య, అధికార ప్రతినిధిగా ఉప్పులేటి కుమారస్వామి నియమితులయ్యారు. వారికి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## వేద పండితులు ప్రసాదాచార్యులకు ఘన నివాళి



**జమ్మికుంట, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన ప్రముఖ వేద పండితులు ప్రసాదాచార్యులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు, కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్ గ్రామానికి చేరుకుని ప్రసాదాచార్యుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వేద పండితుడిగా ప్రసాదాచార్యులు అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన మృతి గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గరిగంటి శ్రీకాంత్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో పెన్షన్ వ్యతిరేక దినం



**ధర్మారం, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
సెప్టెంబర్ 1ను పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ ధర్మారం మండలం పత్తిపాక హైస్కూల్‌లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. టీజీటీఏ జిల్లా అధ్యక్షుడు తహశీల్దార్ దురిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1న అమల్లోకి వచ్చిన సీపీఎస్ విధానం ఉద్యోగుల భవిష్యత్తుకు భద్రత లేకుండా చేసిందన్నారు. సీపీఎస్‌ను రద్దు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా తెలంగాణలోనూ సీపీఎస్‌ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.

## ఎస్సీ, ఎస్టీల సంక్షేమ పథకాలను సకాలంలో అమలు చేయాలి

**రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



**జగిత్యాల, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. జగిత్యాల కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ లతతో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. అట్రాసిటీ బాధితులకు సత్వర పరిహారం, ఉద్యోగాలు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను నియామకాలు, పదోన్నతుల్లో పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఎస్సీ ప్రాంతాలకు 15 శాతం, ఎస్టీ ప్రాంతాలకు 10 శాతం నిధులు కేటాయించి, సుమారు రూ. 2,500 కోట్ల సబ్‌ప్లాన్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. అంగన్‌వాడీలకు సొంత భవనాలు, పారిశుధ్య కార్మికులకు బీమా, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అట్రాసిటీ కేసుల్లో దర్యాప్తు, విచారణను వేగవంతం చేసి శిక్షల శాతం పెంచాలని, భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 85 కులాంతర వివాహ ప్రోత్సాహక దరఖాస్తులు, బెస్ట్ అవైలబుల్ స్కీమ్‌కు సంబంధించి రూ. 2.42 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నట్లు అదనపు కలెక్టర్ లత తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజగౌడ్, కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, లక్ష్మి నారాయణ, ప్రవీణ్, ఆర్డీవోలు, డిఎస్పీలు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి శాఖ అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కిషోర్, సంబంధిత అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్ లు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ పునరుద్ధరణకు ఉద్యోగుల నిరసన



**సిరిసిల్ల, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ (ఓపీఎస్) విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. టీజీఈజేఏసీ పిలుపు మేరకు సెప్టెంబర్ 1ను పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ కలెక్టరేట్‌లో భోజన విరామ సమయంలో ఆందోళన చేపట్టారు. జిల్లా జేఏసీ చైర్మన్ ఎలుసాని ప్రవీణ్‌కుమార్, కన్వీనర్ సయ్యద్ జబీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగులు సీపీఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెండింగ్ డీఏలు, ఉద్యోగుల బకాయిలు, నూతన పీఆర్సీ, హెల్త్ కార్డుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ జి. నగేష్‌కు వినతిపత్రం అందజేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 10న 'ఛలో హైదరాబాద్' కార్యక్రమాన్ని నిర్వహించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ నిరసన కార్యక్ర´మంలో గాజుల సుదర్శన్,ఎం.డి రియాజ్,బొల్గం సాగర్,అహ్మద్ అబ్దుల్ రసూల్, వి.చంద్రకళ,ఎ.కవిత, ఎల్.మోతిలాల్,జి.అనిల్ కుమార్, ఆర్.శేఖర్,గోపి, పుష్పలత,రాజు, జయంత్‌కుమార్, లక్ష్మణ్, సాయి కిరణ్, ప్రవీణ్, శివ, కార్తీక్, రాజేష్, నరేందర్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు

## పులి సంచారం ప్రదేశాన్ని పరిశీలించిన అటవీశాఖ అధికారులు



**నాగిరెడ్డిపేట మండలం సెప్టెంబర్ 1:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని వెంకంపల్లి గ్రామ శివారులో ఇటీవల పులి సంచరించినట్లు గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు తెలుపగా మంగళవారం రోజున అటవీ శాఖ సిబ్బంది సంచార ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు . ఈ సందర్భంగా అక్కడ ఎలాంటి పులి పగ్ మార్క్స్ కనిపించలేనట్లు అటవీ శాఖ సిబ్బంది తెలిపారు . ఈ ప్రాంతంలో ఎలాంటి సంచరించినట్లు ఆధారాలు దొరకలేదని తెలిపారు . అయినప్పటికీ గ్రామ శివారులోని రైతులు ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పనులను ముగించుకొని గ్రామంలోకి చేరుకోవాలని అటవీశాఖ అధికారులు వాసుతో సూచించారు . ఇటు కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ ,అటవీ శాఖ సిబ్బంది రాఘవేంద్రరావు, డిప్యూటీ ఆర్ఓ, తదితరులు, పాల్గొన్నారు



## మాల్తుమ్మెదలో డిజిటల్ క్రాఫ్ట్ సర్వే

**నాగిరెడ్డిపేట మండలం సెప్టెంబర్ 1:(తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని మాల్ తుమ్మెద గ్రామ పరిధిలో మంగళవారం రోజున డిజిటల్ క్రాఫ్ట్ సర్వేను సర్వేయర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ వ్యవసాయ విస్తరణాధికారి ప్రశాంత్ కుమార్ సర్వేయర్లకు గ్రామ పరిధి పై సూచనలు సలహాలు చేశారు . రైతులు సర్వేరత్ సహకరించి తమ సర్వే నంబర్లను సాగుచేసిన పంటను నాటిన రకాన్ని పూర్తి వివరాలను అందించాలని కోరారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు .

## హామీలు నెరవేర్చండి.. లేదంటే ఉద్యమం తప్పదు



**తిమ్మాపూర్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఎన్నికల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం తిమ్మాపూర్ మండల కార్యదర్శి మాతంగి శంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ, తిమ్మాపూర్--పోరండ్ల డబుల్ సీసీ రోడ్డుకు మంజూరైన రూ. 2 కోట్లతో పనులు ప్రారంభించాలని కోరారు. రెండుసార్లు శంకుస్థాపనలు చేసినా పనులు చేపట్టకపోవడం ప్రభుత్వ వైఫల్యమన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టేందుకు చట్టం తీసుకురావాలని, రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, తక్కువ ధరలకు ఎరువులు అందించాలని, కళ్యాణలక్ష్మి నిధులు విడుదల చేసి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్య, వైద్య రంగాలను బలోపేతం చేయాలని కోరారు. హామీలు అమలు చేయకుంటే అన్ని వర్గాలను ఏకం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాతంగి వెంకటస్వామి, మాతంగి రాజయ్య, గోపు అయిలయ్య, బొల్ల మొగిళి, మాతంగి రాయమల్లు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థిక సాయం అందజేత



**డిండి సెప్టెంబర్ 1( తెలంగాణ వాణి ప్రతినిధి )**
డిండి మండలంలోని వావిల్కొల్ మరియు రుద్రయగూడెం లో సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి రుద్రాయగూడెం గ్రామస్థుడైన దొంతినేని రాజేశ్వరరావు 2,50,000/- రెండు లక్షల యాభై వేలు ఇవ్వటం జరిగింది. గ్రామ సర్పంచ్ మరియు గ్రామస్తుల కృతజ్ఞతలు తెలియడం జరిగింది. నేర నియంత్రణ,మరియు నేరాలను కనిపెట్టడం లో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగం అనీ అన్ని గ్రామాలలో కూడా సిసి కెమెరాలను ప్రజల సహకారం తొ ఎర్పాటు చేసుకోవాలని స్థానిక ఎస్సై సిహెచ్ బాలకృష్ణ ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

## సహజ వనరులతోనే నేల ఆరోగ్యాన్ని కాపాడవచ్చు



**మల్లాపూర్:సెప్టెంబర్01(తెలంగాణ వాణి)**
మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని పండించేందుకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి వచ్చిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్ మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులు, పురుగుల మందులను తగ్గిస్తూ లేదా పూర్తిగా నివారించి స్థానికంగా ఏర్పాటు చేసుకునే సహజ ఎరువులతో పంటలు పండిస్తే పూర్తి ఆరోగ్య రక్షణ ఉంటుంద న్నారు. వ్యవసాయ పంటలు ద్రవ జీవామృతం, ఘనజీవామృతంతో సహజ ఎరువులను వాడుతూ ఖర్చులు కూడా తగ్గించు కోవచ్చున్నారు. ఈకార్యక్రమలో ఆత్మ చైర్మన్ వాకిటి భూమారెడ్డి,మండల వ్యవసాయ అధికారి లావణ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు వంశీ,రంజిత్ సఖి సంజన, వనజతోపాటు రైతులు బుచ్చిరెడ్డి,లింగారెడ్డి, రాజం ,రాజారెడ్డితో పాటు పలువురు గ్రామ రైతులు పాల్గొన్నారు.



## బుగ్గారం తహసీల్దార్‌కు జాతీయ అవార్డు

**బుగ్గారం, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
జగిత్యాల జిల్లా బుగ్గారం తహసీల్దార్ నరేందుల భూమేశ్వర్ బెస్ట్ సర్వీస్ సొసైటీ నేషనల్ అవార్డుకు ఎంపికయ్యారు. 39 ఏళ్లకు పైగా ఆయన అందించిన సేవలను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ ఈ అవార్డుకు ఎంపిక చేసింది. అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ ఎంపిక పత్రాన్ని జారీ చేశారు. జగిత్యాల కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజాగౌడ్ చేతుల మీదుగా అకాడమీ నేషనల్ అవార్డ్స్ సెలక్షన్ కమిటీ సభ్యుడు చుక్క గంగారెడ్డి భూమేశ్వర్‌కు ఎంపిక పత్రాన్ని అందజేశారు. అనంతరం శాలువా, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలతో సత్కరించారు.

## నరసింహాచారికి ఘన సన్మానం



**కరీంనగర్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
మాచర్ల గార్డెన్స్‌లో నిర్వహించిన పదవీ విరమణ అభినందన కార్యక్రమంలో హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు, అడ్వకేట్ బెజ్జంకి శ్రీకాంత్ తిప్పర్తి నరసింహాచారిని శాలువాతో ఘనంగా సన్మానించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ నరసింహాచారి నిబద్ధత, క్రమశిక్షణ, సేవాభావంతో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి ప్రజలకు సేవలందించారని కొనియాడారు. కాగా, లండన్‌లో నివసిస్తున్న ఆయన కుమారుడు తిప్పర్తి అభిషేక్ తండ్రి పదవీ విరమణ సందర్భంగా టాటా పంచ్ కారును బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ నోటీసుల విచారణ పరిశీలించిన కలెక్టర్



**మెదక్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
పిల్లికొట్టాల్ 12వ వార్డులో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ నోటీసుల విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నోటీసుల విచారణలో అవసరమైన ఆధారాలను పూర్తిస్థాయిలో సేకరించి యాప్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. పిల్లికొట్టాల్‌లో 124 నోటీసులకు గాను 91 నోటీసుల విచారణ పూర్తయినట్లు తెలిపారు. ఎలాంటి తప్పులకు తావులేకుండా పారదర్శకంగా విచారణను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన



**నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
నాగిరెడ్డిపేట మండలం వాడి, చినూరు గ్రామాల్లో ఎంపీడీవో గంగాధర్ మంగళవారం పర్యటించారు. వాడి గ్రామపంచాయతీలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం చినూరు గ్రామపంచాయతీ పరిధిలో డ్రైనేజీ ఎఫ్లూయెంట్ పాయింట్, మ్యాజిక్ సోక్‌పిట్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు , ఫీల్డ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల పై గుంపు దాడి..

బజార్‌హత్నూర్ : చోరీకి గురైన ఆటోరిక్షా ఆచూకీ కోసం మహారాష్ట్ర వెళ్లిన బజార్‌హత్నూర్ పోలీసుల పై ఓ గుంపు దాడికి పాల్పడిన ఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కిన్వట్ తాలూకా చిఖిలి (గోకుల్‌నగర్/చిఖిలి ఫాటా) వద్ద జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలు మహారాష్ట్ర ఛానళ్లలో ప్రచారం కావడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ దాడిలో బజార్‌హత్నూర్ ఎస్సై రమేష్ గోకల తలకు గాయమైంది. పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసులు ఆత్మరక్షణ కోసం గాల్లోకి హెచ్చరిక కాల్పులు జరిపారు.

## జవహర్ బాల మంచ్ జిల్లా కోఆర్డినేటర్‌గా అలకుంట రాజేశం



**పెద్దపల్లి, సెప్టెంబర్,1(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
జవహర్ బాల మంచ్ (జేబీఎం) పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్‌గా అలకుంట రాజేశంను నియమించినట్లు జేబీఎం రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రవీణ్ బాబు బీరుకూరి తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి డీసీసీ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అలకుంట రాజేశంకు అధికారికంగా నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. జిల్లాలో జవహర్ బాల మంచ్ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని, బాలల హక్కులు, విద్య, సామాజిక చైతన్యం, సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రవీణ్ బాబు బీరుకూరికి, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్‌కు అలకుంట రాజేశం కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో జవహర్ బాల మంచ్‌ను గ్రామస్థాయి వరకు విస్తరించి, బాలల సంక్షేమం, విద్య, హక్కులు, సామాజిక సేవా కార్యక్రమాల కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## భారతీయ జనతా పార్టీ డిండి మండలం నాయకుల అక్రమ అరెస్టు



**డిండి సెప్టెంబర్ 1( తెలంగాణ వాణి ప్రతినిధి )**
సోమవారం సాయంత్రం భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా పార్టీ కార్యాలయం పై మరియు అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఇంట్లో ఎవరూ లేని సమయంలో వారి అమ్మగారు మరియు వారి మామ ఉన్న సమయంలో కాంగ్రెస్ గుండాలు ఇంట్లోకి చొరబడి విచక్షణారహితంగా వాళ్ళని భౌతిక దాడి చేయడం నే కాకుండా ఇంట్లో ఉన్న వస్తువులన్నీ కూడా ధ్వంసం చేసి మహిళ అని కూడా చూడకుండా పలకరని బూతులతో తిడుతూ భౌతిక దాడి చేసిన కాంగ్రెస్ గుండాలు వారు తీవ్ర మనోభావానికి తన తల్లితో సహా కుటుంబ సభ్యులు భౌతిక దాడికి గురైన నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ వర్షిత్ రెడ్డిని పరామర్శించడానికి వెళుతున్న బీజేపీ దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ ఏ టీ కృష్ణ. బీజేపీ మండల అధ్యక్షులు సింకారు సైదాజీ. జిల్లా కౌన్సిల్ సభ్యులు వావిళ్ల అంజి యాదవ్ గాయల రాఘవా మాధామోని అమృత్ బాధమోని సాయి గౌడ్ కటికర్ల సురేష్ కటికర్ల అంజి ఎదురు బాస్కర్ గుమ్మడి గణేష్ తదితరులను అరెస్ట్ చేశారు.

## నర్సాపూర్ ఆర్డీఓ రామకృష్ణకు అంతర్జాతీయ గుర్తింపు

### గణిత పరిశోధనకు 'స్ప్రింగర్ నేచర్' జర్నల్‌లో చోటు

**మెదక్/నర్సాపూర్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి)**



: నర్సాపూర్ ఆర్డీఓ రామకృష్ణ చేపట్టిన గణిత పరిశోధనకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ఆయన రూపొందించిన గణిత పద్ధతిపై పరిశోధన వ్యాసం జూలై 23న 'స్ప్రింగర్ నేచర్' జర్నల్‌లో ప్రచురితమైనట్లు సమాచారం. గణితంలో క్లిష్టమైన సమస్యలను, ముఖ్యంగా బౌండరీ వాల్యూ ప్రాబ్లమ్స్‌ను సులభంగా పరిష్కరించేందుకు ఈ పద్ధతి ఉపయోగపడుతుందని పరిశోధనలో పేర్కొన్నారు. భవిష్యత్తులో నిర్మాణ రంగంలో వంతెనలు, ఇతర కట్టడాలపై భారం, వంగే పరిస్థితులను అంచనా వేయడంతో పాటు వైద్య రంగంలోని కొన్ని సమస్యల పరిష్కారంలోనూ ఈ విధానం ఉపయోగపడే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూనే గణిత పరిశోధన కొనసాగిస్తూ అంతర్జాతీయ గుర్తింపు పొందిన రామకృష్ణను పలువురు అభినందించారు.

## వీబీజీ రామ్-జీ పథకంలో గ్రామాభివృద్ధి పనులపై చర్చ



**రాయికోడ్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం చెర్ల రాయిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో 2026--27 సంవత్సరానికి వీబీజీ రామ్-జీ పథకం కింద చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మంగళవారం సమావేశం నిర్వహించారు. సర్పంచ్ కాశి బస్వారాజ్ పాటిల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మౌలిక వసతులు, ప్రజల అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన పనులపై చర్చించారు. గ్రామస్థుల అభిప్రాయాలను సేకరించి, ప్రాధాన్యత క్రమంలో పనులను ఎంపిక చేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నిర్ణయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రేఖ, టెక్నికల్ అసిస్టెంట్ మురళి, ఫీల్డ్ అసిస్టెంట్ ధనుంజయ, ఈసీ విష్ణు, ఉపసర్పంచ్ అంజి, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బజ్జీల దత్తు అస్తమయం

**పటాన్ చెరు,/పెద్ద శంకరం పేట, సెప్టెంబర్ 1, (తెలంగాణ వాణి):**



పెద్ద శంకరం పేట పట్టణంలో గత 45 ఏళ్ళు గా మిర్చి బజ్జీల వ్యాపారం లో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న నందయ్యగారి దత్తు (62) మంగళ వారం ఉదయం మృతి చెందారు. పట్టణంలో గత 45 ఏళ్లు గా ఆయన మిర్చి బజ్జీల వ్యాపారం చేస్తున్నారు. బజ్జీల దత్తు అంటేనే గుర్తు పడతారు. మాములు పేరుతో ఎవరూ గుర్తు పట్టరు. ఆయన మృతి పట్ల సర్పంచ్ జంగం రేణుకా శ్రీనివాస్, మాజీ ఏం పి టి సి సభ్యులు వేణుగోపాల్ గౌడ్, సుభాష్ గౌడ్ లు సంతాపం తెలిపారు..

## ప్రజా పాలనకు 1000 రోజులు.. తెలంగాణ ముందంజ

**కొమురవెల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్**
**కొమురవెల్లి, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ముందుకు సాగుతోందని కొమురవెల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తయిన సందర్భంగా కొమురవెల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాలక్ష్మి, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం, పింఛన్లు, ఉద్యోగాల కల్పన, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చర్యలు చేపట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత అని పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్, తెలంగాణ పబ్లిక్ స్కూళ్లతో విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కాంగ్రెస్ పాలనపై విమర్శలు చేసే బీఆర్ఎస్ నాయకులు ముందుగా గత



పదేళ్ల పాలనపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై తన బాధ్యతను నిర్వర్తించాలని, ప్రజలకు అందుబాటులో ఉండలేని పక్షంలో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## లక్షలు ఖర్చు.. తిప్పలు మిగుల్చు

### తిమ్మాపూర్ ఆర్టీఏలో లేని శాశ్వత ట్రాక్..

### బండరాళ్ల మధ్యే డ్రైవింగ్ పరీక్షలు

**తిమ్మాపూర్, సెప్టెంబర్ 1, ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
లక్షలాది రూపాయలు వెచ్చించినా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ ఆర్టీఏ కార్యాలయంలో శాశ్వత డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్ నిర్మాణం పూర్తికాకపోవడంపై వాహనదారుల నుంచి తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. డ్రైవింగ్ లైసెన్స్ పొందాలనుకునే అభ్యర్థుల కోసం శాస్త్రీయ పద్ధతిలో ఆధునిక ట్రాక్ ఏర్పాటు చేయాల్సి ఉండగా, క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. శాశ్వత వసతులు అందుబాటులోకి రాకపోవడంతో అధికారులు తాత్కాలికంగా బండరాళ్లను అమర్చి, వాటి మధ్యే ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాల డ్రైవింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇలాంటి అశాస్త్రీయ ఏర్పాట్ల వల్ల పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న పొరపాటు జరిగినా



ప్రమాదాలు ముంచుకొచ్చే అవకాశాలున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రవాణా శాఖ ఉన్నతాధికారులు స్పందించి, తిమ్మాపూర్ ఆర్టీఏ కార్యాలయంలో తక్షణమే ఆధునిక సదుపాయాలతో కూడిన శాశ్వత టెస్టింగ్ ట్రాక్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## సీపీఎస్ రద్దు.. ఓపీఎస్ అమలుకు ఉద్యోగుల పట్టు

**పెన్షన్ విద్రోహ దినంగా సెప్టెంబర్ 1.. నల్ల బ్యాడ్జీలతో నిరసన**
**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని కరీంనగర్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్‌రెడ్డి, సెక్రెటరీ జనరల్ మడిపల్లి కాళీచరణ్‌గౌడ్ డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1ను పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెన్షన్ ఉద్యోగుల హక్కు, పదవీ విరమణ అనంతర ఆర్థిక భద్రతకు కీలకమని పేర్కొన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని, ఉద్యోగుల నుంచి సేకరించిన




కాంట్రిబ్యూషన్లపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. హామీలు అమలు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పీఆర్సీ అమలు, సీపీఎస్ రద్దు కోసం పీఆర్టీయూ మహాధర్నా

**రాయికోడ్ నుంచి భారీగా తరలివెళ్లిన ఉపాధ్యాయులు**
**రాయికోడ్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పీఆర్టీయూ-టీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన మహాధర్నాకు రాయికోడ్ మండలం నుంచి ఉపాధ్యాయులు భారీగా తరలివెళ్లారు. ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ధర్నాలో పీఆర్సీ అమలు, సీపీఎస్ రద్దు, పెండింగ్ డీఏలు, బకాయి బిల్లుల విడుదల తదితర డిమాండ్లను నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయికోడ్ మండల పిఆర్టియూ అధ్యక్షులు యాదవులు, అసోసియేట్ అధ్యక్షులు విజయ్ కుమార్, కార్యదర్శి



పండురంగారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రకాశ్ రావు, మండల ఉపాధ్యాయులు శివకుమార్ ప్రతాప్, మల్లేశం, ధనరాజ్, బాలరాజు, వినోద్, శ్రీహరి, అవినాష్, సురేష్, డేవిడ్, మచెందర్, సుందర్, అంజయ్య, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పగించిన పనిని పూర్తిచేయడంలో నాయకుడు ముందుండాలి

**గీతం విద్యార్థులకు నౌకాదళ కమోడోర్లు జితేంద్రన్, బి.ఆర్. రాజు ఉద్బోధ**
**హైదరాబాద్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
అప్పగించిన బాధ్యతను విజయవంతంగా పూర్తి చేయడంలో నాయకుడు ఎల్లప్పుడూ ముందుండాలని నౌకాదళ కమోడోర్ ఎం. జితేంద్రన్ వీఎస్ఎం విద్యార్థులకు సూచించారు. హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన, కమోడోర్ బి.ఆర్. రాజుతో కలిసి విద్యార్థులతో మాట్లాడారు. 'భారత నావికాదళం: నాయకత్వం, ఇంజనీరింగ్, జీవితకాల అభ్యాసం' అంశంపై వారు ప్రసంగించారు. స్వదేశీ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ నిర్మాణంలో తన అనుభవాలను జితేంద్రన్ విద్యార్థులతో





పంచుకున్నారు. నౌక నిర్మాణంలో ఎదురైన ఇంజనీరింగ్ సవాళ్లు, త్రీడీ నమూనాల వినియోగం, సాంకేతిక ప్రక్రియలను వివరించారు. విద్యార్థులు ఏఐ, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్ వంటి ఆధునిక సాంకేతికతలను అభ్యసిస్తూ సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కమోడోర్ బి.ఆర్. రాజు తన నౌకాదళ అనుభవాలు, 1965 ఇండో-పాక్ యుద్ధ సమయంలో ఎదురైన సవాళ్లను వివరించారు. క్రమశిక్షణ, ఓర్పు, నిరంతర అభ్యాసం విజయానికి కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి, ప్రొఫెసర్ పి. శ్రీనివాస్, వీడీసీ డిప్యూటీ డైరెక్టర్ ఫకృద్దీన్ షేక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవో శ్రీనివాస్ వర్మకు కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు

**కొమురవెల్లి, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ వర్మను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో కొమురవెల్లి మండల పంచాయతీ అధికారిగా పనిచేసిన అనుభవంతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ మండల అభివృద్ధికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, లింగంపల్లి కనకరాజు, జంగని రవి, స్వాములపల్లి రమేష్, సార్ల లింగం, బుడిగే అశోక్, మల్లం శేఖర్, బొచ్చు



ఎల్లయ్య, ఎరుపుల రాజు, ఆట్ల మురళి, జంగన్న నాగరాజు, చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పశువుల ఆసుపత్రా... పాడుబడిన భవనమా?

**కౌడిపల్లి పశువుల ఆసుపత్రిలో అపరిశుభ్రతపై విమర్శలు**
**నర్సాపూర్/కౌడిపల్లి, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
కౌడిపల్లి మండల కేంద్రంలోని పశువుల ఆసుపత్రి ప్రాంగణం అపరిశుభ్రతతో అధ్వానంగా మారిందని రైతులు, స్థానికులు ఆరోపిస్తున్నారు. పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు, చెత్తాచెదారం, గడ్డి పేరుకుపోవడంతో ఆసుపత్రి పాడుబడిన భవనాన్ని తలపిస్తోందని పేర్కొన్నారు. పశువులు, గొర్రెలకు చికిత్స కోసం వచ్చే రైతులు, కాపరులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేసి, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని కోరారు.

## కొత్త విద్యుత్ స్తంభం ఏర్పాటుపై గ్రామస్తుల హర్షం



**ధర్మారం, సెప్టెంబర్ 01 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
మండలంలోని బొట్ల వనపర్తి గ్రామంలో గత కొంతకాలంగా ఓ విద్యుత్ స్తంభానికి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. పట్టి స్తంభం ఇటీవల దెబ్బతిని ప్రమాదకరంగా మారి దానివల్ల గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానిక సర్పంచ్ సంఘ రంజిత్ యాదవ్ ఖిలావనపర్తి ఏఈ దృష్టికి మంగళవారం తీసుకువెళ్లారు. స్పందించిన ఏ ఈ వెంటనే దెబ్బతిన్న స్తంభాన్ని తొలగించి అదే స్థానంలో కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేసి దానికి ట్రాన్స్ఫార్మర్ యధావిధిగా బిగించారు. సమస్యను తెలిపిన వెంటనే ఒక్కరోజులోనే పరిష్కరించినందుకు గ్రామస్తులు సర్పంచ్ కి, విద్యుత్ శాఖ ఏఈ, కి కృతజ్ఞతలు తెలిపారు.

## సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలి



**పెద్దపల్లి, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులు మంగళవారం నల్ల బ్యాడ్జీలు, నల్ల చొక్కాలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యోగుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందని, పదవీ విరమణ అనంతరం ఆర్థిక భద్రత కోసం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. పాత పెన్షన్ అమలు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాధవరావు, డిప్యూటీ తహసీల్దార్ మల్యాల తిరుపతి, ఆర్ఐ రమేష్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భర్తీపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల అర్హతల పరిశీలన.



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి విలేకరి)**
జగిత్యాల జిల్లాఇబ్రహీంపట్నం మండలంలోని భర్తీపూర్ గ్రామంలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల అర్హతలను మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ వివరాలు,నివాస పరిస్థితులు,ఇంటి స్థితిగతులు తదితర అంశాలను పరిశీలించి, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హతలను పరిశీలించినట్లు తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హతల పరిశీలన ప్రక్రియలో లబ్ధిదారులు అధికారులకు అవసరమైన వివరాలు, పత్రాలను అందించి సహకరించాలని ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ కోరారు.

## అదుపుతప్పిన లారీ..నేలమట్టమైన షెడ్లు



**తిమ్మాపూర్, సెప్టెంబర్ 1, (తెలంగాణ వాణి ప్రతినిధి )**
కరీంనగర్ జిల్లా అలుగునూరు రాజీవ్ రహదారిపై మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం త్రుటిలో తప్పింది. డ్రైవర్ అజాగ్రత్త కారణంగా రాజస్థాన్ సోనూ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీకి చెందిన గూడ్స్ లారీ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న మెకానిక్ జాప మధుసూదన్ రెడ్డి ఇంటిపైకి దూసుకెళ్లింది. ఈ ఉధృతికి ఇంటి ఆవరణలో ఉన్న రెండు మెకానిక్ షెడ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి. సమీపంలోని విద్యుత్ ఎల్.టి. లైన్ కరెంట్ స్తంభం విరిగిపడింది.ప్రమాద సమయంలో లారీ డీజిల్ ట్యాంక్ పగిలిపోయి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే, వెంటనే అప్రమత్తమైన స్థానికులు, ఇంటి యజమాని సాహసించి మంటలను ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పింది. అదృష్టవశాత్తూ ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో సుమారు రూ. 8 లక్షల వరకు ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు. సమాచారం అందుకున్న ఎల్ఎండీ ఎస్సై వెంటనే సంఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. డ్రైవర్ నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## క్షేత్రస్థాయి సిబ్బందికి డీజీపీ సూచనలు చేరాలి

### నిర్మల్ ఎస్పీ డా. జి. జానకి షర్మిల

**నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**



రాష్ట్ర డీజీపీ నిర్వహించిన రెండు రోజుల సమావేశంలో ఇచ్చిన ఆదేశాలు, సూచనలను క్షేత్రస్థాయి సిబ్బంది వరకు చేరేలా నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా 90, 60 రోజుల కాలపరిమితి గల బీఎన్ఎస్ కేసులతో పాటు పెండింగ్ కేసుల దర్యాప్తు, నిందితుల అరెస్టులు, రికవరీ, చార్జిషీట్ దాఖలు తదితర అంశాలను సమీక్షించారు. నిర్ణీత గడువులో దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఆదేశించారు. పెట్రోలింగ్ ముమ్మరం చేయడంతో పాటు డయల్-112కు సకాలంలో స్పందించాలని, సైబర్ నేరాలు, అక్రమ కార్యకలాపాలపై నిఘా పెంచాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు, ఎస్‌హెచ్‌ఓలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అమిత్ షా తక్షణమే రాజీనామ చేయాలి




**మందమర్రి సెప్టెంబర్ 01 (తెలంగాణ వాణి)**
మందమర్రి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు సాగర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పై బిజెపి పార్టీ వ్యవహరించిన తీరును నిరసిస్తూ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తు మంగళవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు.విద్యార్థుల పై పైలెట్ బుల్లెట్ ఉపయోగించిన ఘటనకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా నైతిక నైతిక భాధ్యత వహించి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ జనరల్ సెక్రెటరీ నీరటి వెంకటేష్, మండల వైస్ ప్రెసిడెంట్ మాయ తిరుపతి, వడ్లూరీ సునీల్ కుమార్ యువజన కాంగ్రెస్ నాయకులు రాయబారాపు కిరణ్, ముదారపు శేఖర్, ఎండి. జావిద్ ఖాన్, దణుక్ రాజేష్,చిప్పకుర్తి శశిధర్, పానుగంటి లక్ష్మణ్, విగ్నేష్, సమ్మి బీమ్, యాకుబ్,బన్నీ,ప్రణయ్ శ్రీకాంత్, తాజ్ తదితర యువజన నాయకులు పాల్గొన్నారు.

## డాన్సర్ గట్టు సాయి కుటుంబానికి ఆర్థిక సాయం



**మందమర్రి సెప్టెంబర్ 01 (తెలంగాణ వాణి)**
మందమర్రి పట్టణం లోని మూడవ జూన్ లో నివసిస్తున్న రిథమ్ డ్యాన్స్ అకాడమీ డ్యాన్స్ మాస్టర్ గట్టు సాయికిరణ్ ఇటీవల మరణించాడు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా నృత్య కళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు రాకం సంతోష్ ఆధ్వర్యం లో సంస్థ సభ్యులు సాయి కిరణ్ కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా సాయికిరణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు 11,000 రూపాయల నగదుతో పాటు.50 కిలోల బియ్యం అందచేసి, వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా నృత్య కళా సమాఖ్య సభ్యులు సీనియర్ డ్యాన్స్ మాస్టర్ రామగిరి అర్జున్, అడ్డగురి లక్ష్మణ్, కొండపర్తి సది, వేల్పుల రమేష్,రమేష్ యాదవ్, ప్రశాంత్, సీనియర్ కళాకారుడు బబ్బర రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆదిలాబాద్ సభ్యురాకు నివాళులు



**ఆదిలాబాద్, సెప్టెంబర్ : 01 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆదిలాబాద్ సభ్యురాలు అనారోగ్యం తో మృతి చెందిన రాధక్క ,సమిత (కుర్సేంగే మోతిబాయి) కు ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ తో కలిసి వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి అనంతరం తాంసీ మండలం హస్నాపూర్ కి చెందిన మిత్రుడు చక్రధర్ రెడ్డి తండ్రి కంది గణపతి రెడ్డి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. వారివెంట ఏ ఎం సి మెంబెర్ శేఖర్ రెడ్డి ,లింబుగూడ సర్పంచ్ గుజునాక్ మాలిక్ రావు, కుంరం జంగు పటేల్, మెస్రం చిట్రూ, నారాయణ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, చింతల భగవండ్లు , కంతు , చిన్న బాపు, అలీం తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**కలెక్టరేట్‌లో జేసీ, డీఆర్‌వోలకు వినతిపత్రాలు అందజేసిన టీజేఏ**

**కామారెడ్డి, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి, వారి సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ), ఎన్‌యూజే(ఐ) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్, ఇన్‌చార్జి డీపీఆర్‌వో, డీఎంఏసీ కన్వీనర్ గిరి, జిల్లా రెవెన్యూ అధికారి పాండునాయక్‌లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా టీజేఏ జిల్లా అధ్యక్షుడు సడక్ సునీల్ మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లలో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. జర్నలిస్టులు, వారి పిల్లలకు ఆరోగ్య, విద్యా సంక్షేమ పథకాలు అందేలా చర్యలు





తీసుకోవాలని, ప్రభుత్వ కార్యక్రమాల సమాచారాన్ని సకాలంలో అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి రెండు నెలలకు అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించి అర్హులైన జర్నలిస్టులకు కార్డులు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ యూ జే (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు వి. రాజేందరనాథ్, కార్యవర్గ సభ్యుడు దన్నారపు రాజలింగం, టీజేఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోవర్ధన్, టీ జే ఎ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ సీఐ. హెచ్, ఉపాధ్యక్షులు అమృత్ రావు, శ్రీనివాస్ రావు, వర్కింగ్ సెక్రెటరీ మోహన్, కార్యదర్శి నవీన్, కోశాధికారి సుందర్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క సిద్ది రాములు, టీ జే ఏ సభ్యులు ఫర్వేజ్, రేణుకుమార్, బిక్కనూర్ సాయి లు, కమ్మరి నవీన్, కుమ్మరి ఎల్లన్న, రామ్మూర్తి, కడెం భైరయ్య, టీ. సాయిలుతో పాటు పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు

# పది పరీక్షలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలి

**నిర్మల్, తానూర్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
పదో తరగతి విద్యార్థులను ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. తానూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. అనంతరం మొగిలి గ్రామంలో పీఏసీఎల్ భూ బాధిత రైతులతో సమావేశమైన కలెక్టర్, వారి వివరాలను సేకరించి నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే భూముల సర్వే నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్‌కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డీఈవో భోజన్న, తహసీల్దార్ మహేందర్‌నాథ్,



ఎంపీడీవో శ్రీధర్, ఏఎంసీ ఛైర్మన్ షిండే ఆనంద్‌రావు పటేల్, మాజీ ఎమ్మెల్యే విఠ్ఠల్ రెడ్డి, సర్పంచ్ ఉష, అధికారులు, రైతులు పాల్గొన్నారు



## ఎస్ఐఆర్-2 నోటీసుల పంపిణీ

**క్యాతనపల్లి, సెప్టెంబర్ 01 (తెలంగాణ వాణి):**
ఎస్ఐఆర్-2 ప్రక్రియలో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ బూత్ నంబర్ 59లో ఓటర్లకు నోటీసులు పంపిణీ చేశారు. మందమర్రి తహసీల్దార్ సతీష్ కుమార్, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పల్లె రాజు కార్యక్రమాన్ని పరిశీలించారు. 2002 ఓటర్ల జాబితాలో తల్లిదండ్రుల పేర్లు, వయస్సు, ఇంటిపేరు తదితర వివరాల్లో వ్యత్యాసాలున్న వారికి నోటీసులు అందజేశారు. సంబంధిత ఆధార పత్రాలను నిర్ణీత గడువులోగా బూత్ స్థాయి అధికారులకు అందించాలని తహసీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ పల్లె శ్రీదేవి, బత్తుల శ్రీనివాస్, పుష్ప, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగులకు క్యాడర్ స్కీమ్ ప్రమోషన్లు



**మందమర్రి, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
మందమర్రి ఏరియా జీఎం కార్యాలయంలో మంగళవారం వివిధ విభాగాల ఉద్యోగులకు క్యాడర్ స్కీమ్ ప్రమోషన్ ఉత్తర్వులను ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా ప్రమోషన్లు పొందిన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపిన జీఎం.. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రమోషన్లు పొందిన వారిలో జూనియర్ అకౌంటెంట్లుగా పోతు రమ్యసుధా, ఆకునూరి సంపత్, అసిస్టెంట్ చైర్మన్‌లుగా ఎస్.కె. తాజుద్దీన్, సి.హెచ్. వెంకట కృష్ణంరాజు, ఆఫీస్ అటెండెంట్లుగా సిరికొండ సీతమ్మ, ఆరుట్ల రమేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎమ్ (పర్సనల్) సిహెచ్. అశోక్, ఏజిఎమ్ ఎఫ్ అండ్ ఏ ఆర్.వి. ఎస్.ఆర్.కె. ప్రసాద్, డిజిఎమ్ (సర్వే) బుఖ్య దేశాయ్, సీనియర్ పిఓ సురేందర్, ఆఫీస్ సూపరింటెండెంట్ (పర్సనల్) రాయలింగు సిబ్బంది పాల్గొన్నారు.

## దొరికిన మొబైల్‌ను పోలీసులకు అప్పగింత




**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 01 (తెలంగాణ వాణి):**
పట్టణంలో దొరికిన మొబైల్ ఫోన్‌ను రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్ సభ్యులు నిజాయితీతో స్థానిక పోలీసులకు అప్పగించారు. మొబైల్ అసలు యజమానికి చేరాలనే ఉద్దేశంతో పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్సై జె. శ్రీధర్‌కు ఫోన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీధర్ మాట్లాడుతూ.. దొరికిన వస్తువులను సొంతంగా భావించకుండా పోలీసులకు అప్పగించడం నిజమైన మానవత్వానికి నిదర్శన మన్నారు. ప్రెస్ క్లబ్ సభ్యులు చూపిన నిజాయితీ, బాధ్యతా యుతమైన వైఖరి అభినందనీయమని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా భావంతో వ్యవహరించాలని సూచించారు.






## పెన్షన్ విధానంపై ఉద్యోగుల ఆందోళన

**మంచిర్యాల, సెప్టెంబర్ 01 (తెలంగాణ వాణి):**
పెన్షన్ వ్యతిరేక దినం సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో నస్పూర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, ప్రధాన కార్యదర్శి వనజా రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కుమార్ దీపక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెండో వేతన సవరణ సంఘాన్ని 51 శాతం పెంపుతో అమలు చేయాలని, పెండింగ్ కరువు భత్యం, బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, 17 శాతం ఇంటి అద్దె భత్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని వనజా రెడ్డి కోరారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా




**ఆదిలాబాద్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకుంటు న్నామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. కలెక్టరేట్‌లో ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి జిల్లా స్థాయి పర్యవేక్షణ, సమీక్ష కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్.. అత్యాచార కేసుల్లో బాధితులకు నష్టప రిహారం వెంటనే అందించాలని, పునరావాసం కల్పించడంతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీల హక్కులకు చట్టపరమైన రక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ ఎలాంటి లోపాలకు తావులేకుండా దర్యాప్తు చేపట్టి నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్.చిత్రూ, ఎస్.రాజేశ్వర్, డిప్యూటీ కలెక్టర్ వంశీ కృష్ణ, ఎస్సీ సంక్షేమ అధికారి సునీతకుమారి, ఈడి మనోహర్, ఇతర శాఖల అధికారులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## అవార్డులు వేగంగా జారీ చేయాలి: జిల్లా కలెక్టర్

**మంచిర్యాల, సెప్టెంబర్ 01 (తెలంగాణ వాణి):**
జిల్లాలో చేపడుతున్న జాతీయ రహదారి--63 విస్తరణ పనులకు సంబంధించి అవార్డుల జారీ ప్రక్రియను వేగ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల ఆర్డీవో కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, డీఏఓ రమేష్‌తో కలిసి రహదారి విస్తరణకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను సమీక్షించారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, అర్హులకు అవార్డులు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులుగా కళ్లేపల్లి విక్రమ్



**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 01(తెలంగాణ వాణి).**
ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులుగా లక్షెట్టిపేట పట్టణానికి చెందిన కళ్లేపల్లి విక్రమ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం పట్టణంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయనకు ఎన్నిక పత్రాన్ని జిల్లా నాయకులు లింగంపల్లి శ్రీనివాస్ అందించారు. ఈ సందర్భంగా ఎన్నికైన విక్రమ్ ను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకున్నవారికి ధన్యవాదములు తెలిపారు. మాదిగల సమస్యలు పరిష్కరిం చాలని ప్రభుత్వం, అధికారులను కొరతా నన్నారు. పదవికాలంలో మాదిగ హక్కులకోసం పోరాడతానన్నారు. ఈ కార్యక్రమంలో అవునూరి వెంకటేష్, పాల్గొన్నారు.

## సిపిఎస్‌ను రద్దు చేయాలని ఉద్యోగుల నిరసన



**మందమర్రి సెప్టెంబర్ 01 (తెలంగాణ వాణి)**
సి పి ఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ గా మార్చాలని డిమాండ్ చేస్తు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రెవెన్యూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలను ధరించి నిరసన తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులను రిటైర్మెంట్ అయిన తర్వాత వారి మిగితా జీవితాన్ని ఆనందంగా ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆనంద్ కుమార్ అడిషనల్ తహసీల్దార్, సంతోష్ కుమార్, నాయబ్ తహసీల్దార్, అంజన్ కుమార్, గిర్ధవార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ భూ సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి విలేఖరి):**
జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో భూభారతి, భూముల సర్వే--రీ-సర్వే, స్మార్ట్ రేషన్ కార్డులు, సీఎంఆర్ తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా 22-ఏ కింద ఉన్న భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. గ్రామసభలు నిర్వహించిన అనంతరం రీ-సర్వే చేపట్టి, రికార్డులను పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు. సర్వే పనుల వేగవంతానికి ఐదు అధునాతన సర్వే యంత్రాలు అందిస్తున్నట్లు తెలిపారు. నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, సీఎంఆర్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైస్ మిల్లులను అధికారులు నిరంతరం తనిఖీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డీఆర్వో రాథోడ్ రమేష్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, ఆర్డీవో దేవీదాస్, సంబంధిత అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక



బుధవారం
02. 9. 2026
telanganavanidaily



## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్



**మంచిర్యాల, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ లక్ష్య సాధనపై దృష్టి సారించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ సూచించారు. మంచిర్యాల ఐటీఐ అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో సుమారు 400 మంది విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ చెడు స్నేహాలు, అలవాట్లు, ప్రలోభాలకు దూరంగా ఉండాలని సూచించారు. మానసిక సమస్యలు, ఆందోళనలు ఎదురైతే ఉచిత కౌన్సెలింగ్ కోసం టెలీ-మానస్ 14416కు సంప్రదించాలని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైద్యులు, ఐటీఐ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల భవిష్యత్తుకు స్నేహ సొసైటీ కృషి అభినందనీయం

### ప్రత్యేక పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**నిజామాబాద్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
దివ్యాంగుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు స్నేహ సొసైటీ చేస్తున్న సేవలు అభినందనీయమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. మంగళవారం తారకరామనగర్‌లో స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో విద్యాబోధన, కంప్యూటర్ శిక్షణ తదితర అంశాలను పరిశీలించారు. 1999 నుంచి దివ్యాంగ విద్యార్థుల విద్యాభివృద్ధికి సొసైటీ చేస్తున్న కృషిని ఎమ్మెల్యే ప్రశంసించారు. విద్యార్థులు సాధారణ విద్యార్థులతో సమానంగా ఎస్ఎస్‌సీ పరీక్షలు రాసేలా అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా సంక్షేమ అధికారి సౌందర్య మాట్లాడుతూ స్నేహ సొసైటీ విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్ధయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు, అధికారులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నూడ చైర్మన్ కేశ వేణు వయోజన విద్య ఉపసంచాలకులు ఏ పురుషోత్తం, 18వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి రమేష్ , మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, అమృతపూర్ గంగాధర్, మూత జనార్దన్ ఖ్యాతం హనుమాన్లు, గూడ శ్రీనివాస్ రెడ్డి, జలంధర్ , కనకయ్యలు,. అందు విద్యార్థుల అంద విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



**నిర్మల్ - ముథోల్: సెప్టెంబర్ 01 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
విద్యార్థులు చదువుతో పాటు విజ్ఞాన,సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొనాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్‌రావు పటేల్ పిలుపునిచ్చారు. శ్రీ సరస్వతి విద్యాపీఠం తెలంగాణ ఆధ్వర్యంలో ముథోల్ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమారోప్ కార్యక్రమంలో ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ప్రజా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ విద్యతో పాటు క్రమశిక్షణ,సంస్కారం, విజ్ఞానాన్ని పెంపొందించుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు.

## నేడు ఛలో ఎల్లారెడ్డి

**ఎల్లారెడ్డి, సెప్టెంబరు 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన, ఆరు గ్యారంటీల వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం 'ఛలో ఎల్లారెడ్డి' కార్యక్రమం నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ తెలిపారు.ఉదయం 10 గంటలకు ఎల్లారెడ్డి తహసీల్దార్ కార్యాలయం ఎదుట కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బకాయి కార్డుల పంపిణీతో పాటు 420 అడుగుల ఫ్లెక్సీ ప్రదర్శన చేపట్టనున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## జర్మన్ ప్రతినిధి బృందంతో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సమావేశం



**ఎల్లారెడ్డి, సెప్టెంబరు 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
కెల్‌స్టర్‌బాచ్ మేయర్ మాన్‌ఫ్రెడ్ ఓకెల్ నేతృత్వంలోని జర్మన్ ఇండియన్ బిజినెస్ అలయన్స్ (+×దీూ) ప్రతినిధి బృందంతో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సమావేశమయ్యారు. తెలంగాణలో సెమీకండక్టర్లు, అధునాతన తయారీ, ఎలక్ట్రానిక్స్, ప్రెసిషన్ ఇంజినీరింగ్ రంగాల్లో జర్మన్ పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. తెలంగాణ--జర్మనీ మధ్య వాణిజ్య సంబంధాల బలోపేతం, లాజిస్టిక్స్ కారిడార్ ఏర్పాటుపై కూడా చర్చ జరిగినట్లు తెలిపారు. రాష్ట్రానికి జర్మన్ సాంకేతికత, పెట్టుబడులు, తయారీ రంగాన్ని ఆకర్షించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, సంప్రదాయాలను కాపాడుతూ నిర్వహించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఆదిలాబాద్‌లో గణపతి మండపాల నిర్వాహకులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులతో పోలీసులు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి గణపతి మండపాన్ని ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. నిమజ్జనం, బందోబస్తు, ట్రాఫిక్ తదితర ఏర్పాట్లకు పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. గ్రామాల్లో సాధ్యమైనంత వరకు ఒకే మండపం ఏర్పాటు చేసుకుని ఐక్యతను చాటాలని సూచించారు. గతంలో ఉన్న మండపాలకు మాత్రమే అనుమతులు ఉన్నాయని, కొత్త మండపాలకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. సమావేశంలో సుమారు వెయ్యి మంది మండప నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి రుత్విక్ సాయి కొట్టే , ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, స్థానిక కౌన్సిలర్లు, ఏఆర్ డీఎస్పీ కమతం ఇంద్ర వర్ధన్, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, బీడీ ప్రేమ్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు జి శ్రావణ్, సిహెచ్ రమేష్, కే నరేష్, ఎం ప్రసాద్, డి గురుస్వామి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి,ఎన్ చంద్రశేఖర్, ఎస్సైలు సిబ్బంది, హిందు ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు బొంపల్లి హనుమన్లు, నూతన అధ్యక్షుడు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆచరణాత్మక విద్యతోనే సృజనాత్మకత



**నిర్మల్, సెప్టెంబరు 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఆచరణాత్మక విద్యతో విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం తానూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన పాఠశాల పరిసరాలు, వసతులను పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని, సిలబస్‌ను సకాలంలో పూర్తి చేసి పదో తరగతి విద్యార్థులను ఇప్పటి నుంచే పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేయాలని సూచించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థినులతో మాట్లాడి గణిత లెక్కలు వేయించిన కలెక్టర్ ప్రతిభ కనబరిచిన వారిని అభినందించారు. అనంతరం మొగిలి గ్రామంలో పీఏసీఎల్ భూ బాధిత రైతులతో సమావేశమైన కలెక్టర్, వారి వివరాలను సమగ్రంగా సేకరించి నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే భూముల సర్వే నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసీల్దార్ మహేందర్‌నాథ్, ఎంపీడీవో శ్రీధర్, ఏఎంసీ చైర్మన్ షిండే ఆనంద్‌రావు పటేల్, మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, సర్పంచ్ ఉష, ఉపసర్పంచ్ నితిన్, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాలో పోలీస్ యాక్ట్ సెక్షన్--30 అమలు

**నిర్మల్, సెప్టెంబరు 1 (తెలంగాణ వాణి):**



జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా ప్రశాంతత దృష్ట్యా సెప్టెంబరు 1 నుంచి 30 వరకు పోలీస్ యాక్ట్ సెక్షన్--30 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. కాలంలో పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, నిరసనలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించరాదని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వదంతులు, తప్పుడు ప్రచారం, మత విద్వేషాలకు దారితీసే పోస్టులు, వీడియోలు, సందేశాలు ప్రసారం చేసిన వారిపైనా చట్టపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## టి. భాస్కర్‌కు ఎంఈఓగా నియామకం



**తెల్లాపూర్, సెప్టెంబరు 1 (తెలంగాణ వాణి):**
తెల్లాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎంగా పనిచేస్తున్న టి. భాస్కర్ మండల విద్యాశాఖ అధికారిగా (ఎంఈఓ) నియమితులయ్యారు. విద్యారంగంలో ఆయన అందించిన సేవలు, అంకితభావాన్ని గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. నూతన బాధ్యతల్లో భాస్కర్ మరింత సమర్థవంతంగా సేవలందించాలని ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యోగాలు, హక్కుల కోసం డీవైఎఫ్ఐ మహాసభలకు తరలిరండి




**హుజూర్‌నగర్, సెప్టెంబరు 1 (తెలంగాణ వాణి)**
యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, ఉద్యోగాలు, హక్కుల సాధన కోసం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలను బలోపేతం చేయాలని జిల్లా కార్యదర్శి బోయిళ్ల నవీన్ పిలుపునిచ్చారు. సెప్టెంబరు 6, 7 తేదీల్లో సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న డీవైఎఫ్ఐ రెండో జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ హుజూర్‌నగర్‌లో వాల్ పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించాలని డిమాండ్ చేశారు. యువత డ్రగ్స్, గంజాయి, మద్యపానం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మహాసభలకు యువత, విద్యార్థులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ల పంపిణీలో వికలాంగ మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలి

**నర్సంపేట, సెప్టెంబరు 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



బీసీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన కుట్టు మిషన్ల పంపిణీలో వికలాంగ మహిళలకు ప్రాధాన్యం కల్పించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా వికలాంగుల మహిళా విభాగం అధ్యక్షురాలు రమాదేవి కోరారు. కుటుంబ పోషణ కోసం ఇంటి వద్దే కుట్టు పనులు చేసుకుంటున్న వికలాంగ మహిళలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేసు కున్న అర్హులైన వికలాంగ మహిళలకు కుట్టు మిషన్లు అం దేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేశారు.

## నల్గొండలో బీజేపీ నాయకుల పై దాడిని ఖండించిన గోదావరి అంజిరెడ్డి



**రామచంద్రాపురం సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నల్గొండలో బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలపై జరిగిన దాడిని నిరసిస్తూ సంగారెడ్డి బీజేపీ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటనను సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి తీవ్రంగా ఖండించారు.రాజకీయ ప్రత్యర్థులపై దాడులు చేయడం ప్రజాస్వామ్య పద్ధతి కాదని ఆమె అన్నారు. దాడులు, అరెస్టులతో బీజేపీ పోరాటాన్ని ఆపలేరని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని గోదావరి అంజిరెడ్డి స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పై, బిఆర్ఎస్ పోరుబాట



**చిలుకూరు సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి )**
కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు,వందరోజుల హామీల అమలు చేస్తానని చెప్పి వెయ్యి రోజుల పాలన గడిచిన నెరవేర్చలేదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు,అక్కినేపల్లి జానకి రామాచారి విమర్శించారు. సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు గ్రామాల్లో ఇంటింటి పోరుబాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన సభాముఖంగా తెలియపరిచారు. మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు, పార్టీ శ్రేణులు, విజయవంతంగా చేయాలని కోరారు.

## విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సూచించారు. కలెక్టరేట్‌లో ఆగస్టు నెల స్పోకెన్ ఇంగ్లీష్ కార్యక్రమాల సమీక్షలో భాగంగా నిర్వహించిన పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నేటి పోటీ ప్రపంచంలో ఆంగ్ల భాషపై పట్టు కీలకమని, విద్యార్థులు చిన్ననాటి నుంచే ఇంగ్లీష్‌లో ధైర్యంగా మాట్లాడేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో డీఈవో మాధవి, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థులు



**నిర్మల్ - భైంసా: సెప్టెంబర్ 01 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా స్థాయి 5వ యోగా స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచిన ఆల్ఫోర్స్ హైస్కూల్ భైంసాకు చెందిన ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు.జిల్లాస్థాయి పోటీల్లో మెరిట్ సర్టిఫికెట్లు సాధించి రాష్ట్రస్థాయికి అర్హత సాధించారు. విద్యార్థుల ఎంపికపై విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేసి అభినందించారు.రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు,భైంసాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## లక్ష్య సాధనకు స్మార్ట్ వర్క్ ముఖ్యం

### కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే కఠోర శ్రమతో పాటు ప్రణాళికాబద్ధమైన స్మార్ట్ వర్క్ అవసరమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో మెరిట్ అభ్యర్థులకు ఫౌండేషన్ కోర్సు శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. సిలబస్‌పై పట్టు సాధించి పరిమిత ప్రామాణిక పుస్తకాలను ఎంచుకోవాలని, కరెంట్ అఫైర్స్‌తో అనుసంధానిస్తూ నోట్స్ తయారు చేసుకోవాలని సూచించారు. మాక్ టెస్టులు, మోడల్ పేపర్లను సాధన చేయడంతో పాటు స్మార్ట్‌ఫోన్, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని అభ్యర్థులకు సూచించారు. బీసీ స్టడీ సర్కిల్ శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి సునీతకుమారి, స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్, అధ్యాపకులు, ఉద్యోగ విజేతలు, అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సమాజం గర్వించేలా పిల్లల్ని తీర్చిదిద్దుతాం




**నిజామాబాద్, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
చిన్నారుల్లో ఎదుగుదల సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి, సమాజంలో స్వతంత్రులుగా ఎదిగేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అశోక చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు వైద్యులు డాక్టర్ రాహుల్ గుల్వే, డాక్టర్ కిరణ్ కుమార్ గుల్వే, డాక్టర్ సచిన్ కుమార్ గుల్వే తెలిపారు.
నిజామాబాద్ డీఎస్ చౌరస్తాలోని రిలయన్స్ బజార్ మూడో అంతస్తులో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని మంగళవారం రూరల్ ఎస్ఐ షరీఫ్ ప్రారంభించారు. అశోక రెహాబ్ గ్రూప్‌కు ఇది 22వ బ్రాంచ్ అని, చిన్నారుల అభివృద్ధికి కేంద్రం ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.
కేంద్రంలో ఎర్లీ ఇంటర్వెన్షన్, స్పీచ్ థెరపీ, బిహేవియరల్ థెరపీతో పాటు క్లినికల్ సైకాలజిస్టులు, స్పీచ్ పాథాలజిస్టుల పర్యవేక్షణలో ప్రత్యేక సేవలు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక రెహాబ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ నవితా రాహుల్ గుల్వే, డాక్టర్ శ్వేతా కిరణ్ కుమార్ గుల్వే, జైశీల సచిన్ గుల్వే, మేనేజ్మెంట్ ప్రీతి, సుష్మ రంజిత్,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక



## రామగుండంలో వెయ్యి రోజుల ప్రజాపాలన సంబరం

### భారీ ర్యాలీకి ప్రజల ఘన స్వాగతం



**పెద్దపల్లి, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
కాంగ్రెస్ ప్రజాపాలన 1,000 రోజులు పూర్తయిన సందర్భంగా రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో సుమారు 1,500 మంది నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ర్యాలీ మార్గంలో ప్రజలు పూలు చల్లి ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో రామగుండం అభివృద్ధి చెందుతోందన్నారు. సుమారు రూ.900 కోట్లతో ఇందిరమ్మ ఇళ్లు, క్యాథ్‌ల్యాబ్, నర్సింగ్ కళాశాల, జీజీహెచ్ అదనపు భవనాలు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రహదారుల అభివృద్ధి తదితర పనులు చేపట్టినట్లు తెలిపారు. రామగుండాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ వేడుకలో మేయర్ మహంకాళి స్వామి, మాజీ మేయర్ జాలి రాజమణి, సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్, నాయకులు కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 3న బీఆర్ఎస్ నిరసన ధర్నా విజయవంతం చేయాలి

### మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సార రామగౌడ్ పిలుపు



**కౌడిపల్లి, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
కౌడిపల్లి మండల కేంద్రంలో సెప్టెంబర్ 3న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన ధర్నాను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు సార రామగౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. రైతు భరోసా, యూరియా సరఫరా, ఉపాధి హామీ కూలీలకు ఆర్థిక సాయం, నాణ్యమైన విద్యుత్ తదితర అంశాల్లో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు చేపట్టనున్న ధర్నాకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు.

## సీపీఎస్ విద్రోహ దినం సందర్భంగా ఉపాధ్యాయుల నిరసన



**టేకులపల్లి, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టేకులపల్లి మండలం బోడు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మంగళవారం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జేఏసీ పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి. హాథీరామ్ నాయక్ మాట్లాడుతూ.. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయడంతో పాటు ఉద్యోగులకు రావాల్సిన రెండో పీఆర్సీ, పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలాజీ, దేవీలాల్, కిషోర్, శంకర్, చంద్రరావు, లక్ష్మణ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఉమ, పోటమ్మ, జ్యోతి, భానుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## శిరీష మృతిపై బీఆర్ఎస్ కొవ్వొత్తుల ర్యాలీ

### నిందితుడిని కఠినంగా శిక్షించాలి.. కుటుంబానికి రూ.కోటి పరిహారం, ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి



**టేకులపల్లి, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
ములకలపల్లి మండలం చవిటిగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ నర్సు ఊకె శిరీష అనుమానాస్పద మృతిపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం అర్ధరాత్రి టేకులపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బొమ్మర్ల వరప్రసాద్, నాయకులు చీమల సత్యనారాయణ, కల్తి సత్యనారాయణ మాట్లాడుతూ శిరీష కుటుంబానికి రూ.కోటి పరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. శిరీష మృతికి కారణమయ్యాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్న సానద్ ఉల్లా ఖాన్‌పై నిష్పక్షపాత దర్యాప్తు జరిపి, నేరం రుజువైతే కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్ మాట్లాడుతూ నైట్ డ్యూటీలు చేసే మహిళలు, నర్సులు, వైద్య సిబ్బందికి పటిష్ట భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# గుర్రం జాషువా కవితలను ఇంగ్లీషులోకి అనువదించిన మనోజ్

తెలుగు సాహిత్యంలో విశ్వమానవీయతను శాశ్వత గొంతుకగా నినదించిన సుప్రసిద్ధ కవి గుర్రం జాషువా...
ఫిరదౌశి,గబ్బిలం లాంటి కవిత్వంతో ఆనాటి ఆధిపత్య సాహిత్య చట్రాలను బద్దలు కొట్టి,పద్యాన్ని దివి నుండి భువికి చేర్చి,పద్యాలను వెలివాడల అగ్రహారాలకు పూలహారాలతో దండెం కట్టిన యుగకవి గుర్రం జాషువా...
ఎన్ని సంక్షోభాలు ఎదురైనా నిర్భయంగా పద్య ప్రాభవాన్ని పరుగులు పెట్టించిన నిర్భయకవి గుర్రం జాషువా...
అలాంటి గొప్ప సాహిత్యవేత్త గుర్రం జాషువా కలం నుండి వెలువడిన కవితల నుండి ఎంపిక చేసుకున్న కొన్ని కవితలను సాహితీ మిత్రులు కొత్తకొండ మనోజ్ కుమార్ ఇంగ్లీషు లోకి అనువదిస్తున్న విషయం తెలిసి నాకు ఎంతో సంతోషం కలిగింది.
**JASHUVA...AN IMMORTAL VOICE OF THE HUMNITYµµ** పేరుతో కొత్తకొండ మనోజ్ కుమార్ చేసిన ఈ ఇంగ్లీషు అనువాద పుస్తకం త్వరలోనే ఆవిష్కరణ జరుపుకుంటుందని ఆయనే స్వయంగా నాతో వాట్సాప్ పోస్టింగ్ ద్వారా పంచుకున్న సందర్భం ఆనందాన్ని కలిగించింది.
కొత్తకొండ మనోజ్ కుమార్ నాకు జర్నలిస్ట్ మిత్రుడు వై.ఎస్.శర్మ ద్వారా 2024 మార్చ్ లో పరిచయమైందు.
ప్రజాకవి అలిశెట్టి ప్రభాకర్ "సిటీలైఫ్" పేరుతో రాసిన




కవిత్వాన్ని"ఎ ప్రోగ్రెసివ్ రెండరింగ్"పేరుతో మనోజ్ ఇంగ్లీషు లోకి అనువదించాడు.ఆ సందర్భంగానే ఆయనతో నాకు పరిచయమైంది.
ప్రస్తుతం జాషువా కవిత్వాన్ని అనువాదం చేసిన పుస్తకంతో ఆయనకు ఇది నాలుగవ పుస్తకం.
ఆయన ఇంగ్లీషులో వెలువరించిన మరో రెండు పుస్తకాలు ఇవి.
**The Scorpioµs Awakening and Other Stories((translation of moral stories).**
**A Glimpse at Inspiring Journey(A Biography of Teacher).**
హుజూరాబాద్ పట్టణంలోని సిద్ధార్థనగర్ కు చెందిన కొత్తకొండ మనోజ్ కుమార్ కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు,తెలుగులో రెండు మాస్టర్స్ డిగ్రీలను పొంది,ప్రస్తుతం శంకరపట్నం మండలం తాడికల్ హైస్కూల్లో ఇంగ్లీషు స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు.
వివిధ సామాజిక అంశాలపై మనోజ్ వివిధ ఇంగ్లీషు పత్రికల్లో అనేక వ్యాసాలు రాస్తుంటారు.
అంతే కాదు,మహాకవి శ్రీశ్రీ "మహాప్రస్థానం" గేయాలన్నింటిని పుస్తకం లేకుండా అలవోకగా పాడుతుంటాడు.మహాకవి శ్రీశ్రీ సాహిత్యమే నన్ను ఆ వైపు అడుగులు వేసేందుకు దోహదపడిందని మనోజ్ చెపుతుంటారు.
కొత్తకొండ మనోజ్ కుమార్ తల్లి లక్ష్మీ తెలుగు ఉపాధ్యాయురాలుగా పనిచేసి రిటైర్ అయ్యారు.
మహాకవి శ్రీశ్రీ,,ప్రజాకవి అలిశెట్టి ప్రభాకర్ ల నుండి ప్రేరణపొందిన వర్ధమాన యువ సాహిత్య సృజనశీలి కొత్తకొండ మనోజ్ కుమార్ నుండి తెలుగు,ఇంగ్లీషు భాషల్లో సామాజిక స్పృహ కలిగిన మరింత చైతన్యవంతమైన సాహిత్యం వెలువడాలని ఆశిద్దాం...

**- ఆవునూరి సమ్మయ్య,**
**ఇండిపెండెంట్ జర్నలిస్ట్.**

# వైరా అభివృద్ధిపై కలెక్టర్‌తో ఎమ్మెల్యే చర్చలు

### పలు అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందజేత

**ఖమ్మం, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
వైరా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ను కోరారు. మంగళవారం ఖమ్మం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆయన కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రతిపాదనలను కలెక్టర్‌కు అందజేశారు. రైతుల సమస్యలు, అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలపై ఇరువురు చర్చించారు. ప్రతిపాదనలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.



# థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సజావుగా బొగ్గు సరఫరా చేయాలి




దేశంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో పెట్టుకుని, ఇంధన సరఫరా ఒప్పందాలు ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గు సరఫరా సజావుగా జరిగేలా ప్రభుత్వ బొగ్గు ఉత్పత్తి సంస్థలు చర్యలు తీసుకోవాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్తంగా థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరాపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. దేశంలోని 28 థర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద బొగ్గు నిల్వలు తక్కువగా ఉన్నాయని, ఆయా కేంద్రాలకు బొగ్గు సరఫరా చేసే సంస్థలు తక్షణమే స్పందించి కొరత ఏర్పడకుండా బొగ్గు రవాణాను పెంచాలని సూచించారు. సింగరేణి సంస్థ తనతో ఇంధన సరఫరా ఒప్పందం ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ఎప్పటిలాగే తగినంత బొగ్గు అందించాలని ఆయన పేర్కొన్నారు. సింగరేణి ఛైర్మన్, ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి మాట్లాడుతూ... పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గును నిరంతరం సరఫరా చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. సమీక్ష సమావేశంలో డైరెక్టర్ (పర్సనల్ అండ్ ఫైనాన్స్) గౌతమ్ పోట్రు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, జీఎం తాడబోయిన శ్రీనివాస్తో పాటు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ నుంచి డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, ఎం. తిరుమలరావు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన సీఎం ప్రధాన కార్యదర్శి



మద్దూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 4న నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించేందుకు రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శ్రీధర్, ఐఏఎస్ మంగళవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డితో కలిసి మద్దూరు పరిసర ప్రాంతాల్లో పర్యటించి వివిధ అభివృద్ధి పనులు, హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా మద్దూరు సమీపంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం చింతల్‌దిన్నె మార్గంలో కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల/కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.
గురుకుల పాఠశాల/కళాశాల నిర్మాణ ప్రాంగణంలో భవన నిర్మాణానికి సంబంధించిన మ్యాప్, పనుల టైమ్‌లైన్‌తో కూడిన సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి మార్చి నెలలోపు పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్ ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్ పరిశీలించారు. మద్దూరు సమీపంలోని డిగ్రీ కళాశాల భవనం వద్ద ఒక స్థలంతో పాటు చింతల్‌దిన్నె సమీపంలోని మరో స్థలాన్ని పరిశీలించి, హెలిప్యాడ్ ఏర్పాటుకు అవసరమైన భద్రతా, సాంకేతిక ప్రమాణాలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సీఎం ప్రధాన కార్యదర్శి శ్రీధర్ అధికారులను ఆదేశించారు.

# ఇటుకలు, సిమెంట్ కట్టడాలు కాదు..

కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవం--2026పై ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ అండ్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్(ఐకాప్)ను రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే.లక్ష్మణ్ ఈ రోజు ప్రారంభించారు. హైదరాబాద్ గగన్‌మహల్‌లోని ఏవీ కాలేజ్ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. పోషకాహారంపై అవగాహన కల్పించేలా ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసిన సీబీసీని డాక్టర్ లక్ష్మణ్ అభినందించారు. ఈ ప్రదర్శన.. సమాచారాన్ని అందించడంతో పాటు ఆలోచనలను రేకెత్తించే అంశాలతో ఆకట్టుకుందని అన్నారు. ఇది తనకూ కొత్త విషయాలను నేర్చుకునే అవకాశాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో పోషకాహార ప్రాధాన్యాన్ని ఆయన వివరించారు. "దేశ నిర్మాణమంటే ఇటుకలు, సిమెంటు, ఇసుక, ఇతర నిర్మాణ సామగ్రితో కట్టడాలు నిర్మించడం మాత్రమే కాదు. చిన్నారులను ఆరోగ్యవంతులుగా, దృఢంగా తీర్చిదిద్దడమే నిజమైన దేశ నిర్మాణం. దృఢమైన చిన్నారులతోనే దృఢమైన భారత్, ఆరోగ్యవంతమైన భారత్ రూపుదిద్దుకుంటుంది" అని డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. పోషకాహార అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు, యువత క్రియాశీల కార్యకర్తలుగా, భాగస్వాములుగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. సరైన పోషకాహారంపై తల్లిదండ్రులు, చిన్నారులు, ముఖ్యంగా సమాజంలోని వెనుకబడిన వర్గాలకు అవగాహన కల్పించాలని కోరారు. ఇలాంటి ప్రజా సంబంధాల కార్యక్రమాలను విద్యార్థులు ప్రాజెక్టుగా చేపట్టేలా కళాశాల యాజమాన్యం ప్రోత్సహించాలని సూచించారు. రక్తహీనత, తక్కువ బరువు, అధిక బరువు, ఊబకాయం, ఎదుగుదల లోపం వంటి సవాళ్లపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు.

## ప్రజారోగ్యంపై అవగాహన కల్పించాలి

### చర్లలో ఆశా డే కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా వైద్యాధికారి



**చర్ల, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
చర్ల పీహెచ్‌సీలో నిర్వహించిన ఆశా డే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ పరిశీలించారు. ఆశా కార్యకర్తలు పోషకాహార లోపం, నేత్రదానం, సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి ప్రసాద్ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలున్న వారు టీబీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రతాప్ మాట్లాడుతూ చిన్నారులకు సకాలంలో టీకాలు వేయించడంతో పాటు ప్రతి శుక్రవారం 'ఫ్రైడే డ్రై డే' నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టాలి

### ప్రజలు, మూగజీవుల ప్రాణాలను కాపాడాలి: సీపీఎం



**ఖమ్మం, ఎర్రుపాలెం, సెప్టెంబర్ 1 (తెలంగాణ వాణి):**
ఎర్రుపాలెం మండలంలో అనుమతులు లేకుండా జరుగుతున్న అక్రమ మట్టి, గ్రావెల్ తవ్వకాలను అరికట్టాలని సీపీఎం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ నాయకులతో కలిసి మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, అటవీ భూముల్లో అక్రమంగా గుట్టలను తవ్వి గ్రావెల్ తరలిస్తున్న వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమ తవ్వకాల వల్ల పశువులు, మూగజీవులతో పాటు ప్రజల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలోనూ అక్రమ తవ్వకాలపై ఆందోళనలు నిర్వహించి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు లేకపోవడం విచారకరమన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమగ్ర తనిఖీలు నిర్వహించి అక్రమ తవ్వకాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు గౌరాజు రాములు, దూదిగం బసవయ్య, షేక్ లాల్‌సాహెబ్, కరీం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హియరింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి : కలెక్టర్ కె. హరిత

, ఆసిఫాబాద్ : హియరింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. మంగళవారం ఆసిఫాబాద్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి చేపడుతున్న హియరింగ్ ప్రక్రియ, ఓటర్లు అందిస్తున్న నోటీసులు, ధ్రువపత్రాల తీరును పరిశీలించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా మ్యాపింగ్ కాని, అనమలీస్ జాబితాలో గల ఓటర్లకు నిర్ణీత గడువులోపు నోటీసులు ఇచ్చి, ఓటర్ల నుంచి అవసరమైన ధ్రువపత్రాలను స్వీకరించి బూత్ స్థాయి అధికారి యాప్‌లో నమోదు చేయాలని, నోటీసులు ఇచ్చిన తర్వాత ఓటర్ల నుంచి రసీదులు తీసుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకూడదని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com